REGD NO : APTEL 16144

# జన స్వరం
పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 277 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 21-04-2025 | పేజీలు : 7

# తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితమవుతా

- 2047నాటికి ప్రపంచంలోనే శక్తిమంతంగా ఉండాలి
- రాష్ట్రాన్ని ప్రపంచ ఆవిష్కరణల కేంద్రంగా నిలపాలి
- నాటి 'జన్మభూమి'తో సమాజంలో ఎంతో మార్పు
- నేటి పీ-4తో స్వర్ణ కుటుంబాలుగా మార్చే యత్నం
- స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారం
- ప్రజల భవిష్యత్ కలల సాకారానికి నిరంతరం కష్టపడతానని మాటిస్తున్నా
- జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన అందరికీ సీఎం చంద్రబాబు ధన్యవాదాలు

**అమరావతి, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం.. తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ఆయన 'ఎక్స్'లో ధన్యవాదాలు తెలియజేశారు. '75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నాకు ఎప్పుడూ తోడునీడగా ఉండి, ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి సీఎంగా అవకాశం కల్పించిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. తెలుగు సమాజం పురోగతి కోసం అలుపు లేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయడానికి నిరంతరం కష్టపడి పని చేస్తానని మాటిస్తున్నాను' అని ప్రజలకు హామీ ఇచ్చారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ అందరి ఆకాంక్షల సమాహారమన్నారు. అందరి సహకారంతో ఆ కలను నిజం చేస్తానని తెలిపారు. 'ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు, అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలన్నదే నా తపన, 'థింక్ గ్లోబల్లీ- యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుకుందాం. సమాజంలో అసమానతలు పోవాలి. పేద, ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజమే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన జన్మభూమి సమాజంలో ఎంతో మార్పు తెచ్చింది. ఈసారి తీసుకొచ్చిన పీ4 రాష్ట్రంలోని పేద కుటుంబాలను స్వర్ణ కుటుంబాలుగా చేయాలన్నది నా ప్రయత్నం. వ్యక్తి శ్రేయస్సే.. సమాజ శ్రేయస్సుగా నేను భావిస్తాను. జనం మన బలం. జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణం. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్న వారిలో ముందు వరుసలో ఉన్నాం. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతోపాటు అందరూ ఇందులో భాగస్వాములవ్వాలని ఆహ్వానిస్తున్నాను' అని పేర్కొన్నారు.



# మెగా డీఎస్సీ బీ రెడీ

- 16,347 పోస్టులకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం
- 7,487 స్కూల్ అసిస్టెంట్
- 6,599 ఎస్జీటీ పోస్టులు
- అత్యధికంగా కర్నూలు జిల్లాలో 2,645 ఖాళీలు
- 3 ప్రధాన మార్పులతో 2 వేర్వేరు నోటిఫికేషన్లు
- మే 15 వరకు దరఖాస్తులకు గడువు
- జూన్ 6 నుంచి జూలై 6 వరకు పరీక్షలు
- పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే నిర్వహణ
- ప్రాధాన్యం ముందే ఎంపిక చేసుకోవాలి
- అభ్యర్థులు సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి
- నేరుగా తుది ఫలితాల జాబితా ప్రకటన
- పోస్టులు మిగిలితే తర్వాతి నోటిఫికేషన్‌లో భర్తీ
- ఎస్సీ వర్గీకరణ అమలు కానున్న తొలి నోటిఫికేషన్
- ఉపాధ్యాయ పోస్టుల్లో స్థానికులకు 80 శాతం
- స్థానికేతర అభ్యర్థులకు 20 శాతం కేటాయింపు
- వారు టెన్త్‌లో తెలుగు సబ్జెక్టు చదవడం తప్పనిసరి
- ఈ కోటాలో తెలంగాణ వారికి మాత్రమే అవకాశం
- హిందీ, ఇంగ్లిష్ టీచర్ అభ్యర్థులకు 'తెలుగు' మినహాయింపు

**అమరావతి, ఏప్రిల్ 20 (జనస్వరం) :** లక్షలాది మంది ఉద్యోగార్థులు ఆశగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం ఆదివారం జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో 16, 347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రెండు వేర్వేరు నోటిఫికేషన్లు ప్రకటించింది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్ స్కూళ్లు, మున్సిపల్ కార్పొరేషన్ స్కూళ్లు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ విభాగంలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు, స్పెషల్ ఎడ్యుకేషన్ ఎస్జీటీ పోస్టులకు ఒక నోటిఫికేషన్ ఇచ్చింది. మోడల్ స్కూళ్లు, సంక్షేమ సొసైటీల్లో పోస్టులకు మరొక నోటిఫికేషన్ జారీ చేసింది. ఆదివారం నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. అభ్యర్థులు మే 15వ తేదీ వరకు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. పోస్టులకు సంబంధించిన సిలబస్‌ను కూడా పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.



జూన్ 6 నుంచి జూలై 6 వరకు నిర్వహించే పరీక్షలను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. 'ఫస్ట్ కమ్ ఫస్ట్' విధానంలో అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలు కేటాయిస్తారు. డీఎస్సీ దరఖాస్తులకు ప్రభుత్వం వయోపరిమితిని సడలించింది. 2024 జూలై 1 కటాఫ్ తేదీతో 18 నుంచి 44ఏళ్ల వయసున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజర్వుడు కేటగిరీ అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 49ఏళ్లు, దివ్యాంగులకు 54ఏళ్లుగా నిర్ణయించింది. మరిన్ని వివరాలకు అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

**ఇవీ అర్హతలు.. :**

స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ, టీజీటీ, పీజీటీ, ప్రిన్సిపాల్ పోస్టులకు వేర్వేరుగా అర్హతలను ప్రభుత్వం ప్రకటించింది. గత డీఎస్సీ సమయంలో ఉన్న ఎస్జీటీ పోస్టులకు అర్హత విషయంలో స్పష్టతనిచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్జీటీ పోస్టులకు డీఈడీ లేదా డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ విద్యార్హత కలిగిన వారు మాత్రమే అర్హులు. ఇంటర్‌లో 50శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, విభిన్న ప్రతిభావంతులు అయితే 45శాతం మార్కులు సాధించి ఉండాలి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు సంబంధిత సబ్జెక్టులతో డిగ్రీ, బీఈడీ ఉండాలి. వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులకు డిగ్రీతో పాటు బీపీఈడీ లేదా ఎంపీఈడీ ఉత్తీర్ణులై ఉండాలి.

**టెట్‌కు 20శాతం వెయిటేజీ :**

వ్యాయామ విద్య మినహా స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకు టెట్‌లో 20శాతం వెయిటేజీ ఉంటుంది. మొత్తం పరీక్షల అనంతరం నార్మలైజేషన్ ప్రక్రియ తర్వాత తుది ఫలితాలు ప్రకటిస్తారు.

**ఓపెన్ కోటా 20శాతం :**

టీచర్ పోస్టుల్లో 80శాతం పోస్టులు స్థానికులకే దక్కుతాయి. మిగిలిన 20శాతం ఓపెన్ కోటాగా ఉంటుంది. అందులో స్థానికులు, ఇతర జిల్లాల వారు, ఇతర రాష్ట్రాల వారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు పదో తరగతిలో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా చదివి ఉండాలి. దీంతో తెలంగాణ వారికి మాత్రమే ఇతర రాష్ట్రాల అభ్యర్థుల కింద అవకాశం దక్కుతుంది. అయితే హిందీ, ఇంగ్లిష్ సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారికి తెలుగుసబ్జెక్టు మినహాయింపు ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి.

**వారికి ఫీజు మినహాయింపు :**

గత ప్రభుత్వంలో ప్రకటించి మధ్యలో ఆగిపోయిన డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు, ఈ డీఎస్సీలో ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ కొత్తగా దరఖాస్తును నింపి అప్‌లోడ్ చేయాలి. ఒక్కో పోస్టుకు అభ్యర్థులు రూ.750 చొప్పున చెల్లించాలి. అందువల్ల గత డీఎస్సీలో ఒక పోస్టుకు ఫీజు చెల్లించినవారు ఇప్పుడు అంతకంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకుంటే, అదనంగా ఎంపిక చేసుకున్న పోస్టులకు రూ.750 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది.

**ఎస్సీ వర్గీకరణ అమలు :**

డీఎస్సీలో ఎస్సీ వర్గీకరణకు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ రోస్టర్ పాయింట్లు కేటాయించింది. ఎస్సీ 1, 2, 3 మూడు కేటగిరీలకూ పోస్టులు వేర్వేరుగా చూపించింది. దీంతో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుచేసిన మొదటి నోటిఫికేషన్ ఇదే అవుతుంది.


**సోషల్, ఇంగ్లిష్ పోస్టులే ఎక్కువ :**

మేనేజ్‌మెంట్ల వారీగా పోస్టులు చూస్తే ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో అత్యధికంగా 13,192 పోస్టులున్నాయి. వాటిలో 5,985 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ప్రథమ భాష స్కూల్ అసిస్టెంట్ 534, హిందీ 492, ఇంగ్లిష్ 1,032, గణితం 655, ఫిజికల్ సైన్స్ 599, బయలాజికల్ సైన్స్ 902, సోషల్ స్టడీస్ 1,329, పీఈటీ 1,664 చొప్పున పోస్టులు ఉన్నాయి. మొదటి నుంచీ టీచర్ల కొరత ఎక్కువగా ఉన్న కర్నూలు జిల్లాకే అత్యధిక పోస్టులు కేటాయించారు. ఉమ్మడి కర్నూలులో 2,645 పోస్టులు భర్తీ చేయనున్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మొత్తం 881 పోస్టులు ఉండగా, అందులో 601 ఎస్జీటీ ఖాళీలున్నాయి. ఈ విభాగానికి సంబంధించి విశాఖపట్నంలో అత్యధికంగా 400 పోస్టులు ఇచ్చారు. విజయనగరంలో 137, తూర్పుగోదావరిలో 112, శ్రీకాకుళంలో 85 పోస్టులు మంజూరు చేశారు. మొత్తంగా 7,487 స్కూల్ అసిస్టెంట్, 6,599 ఎస్జీటీ పోస్టులున్నాయి.

**మూడు ప్రధాన మార్పులు :**

ముందే సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయడం, ప్రాధాన్యాలు ఇవ్వడం, ప్రొవిజినల్ జాబితా లేకుండా నేరుగా తుది జాబితా ప్రకటించడం అనే మూడు ప్రధాన మార్పులు ఈ డీఎస్సీలో చేశారు. గతంలో దరఖాస్తు సమయంలో అభ్యర్థులు సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉండేది కాదు. దానివల్ల పరీక్షల అనంతరం సర్టిఫికెట్ల పరిశీలనకు ఎక్కువ సమయం పట్టేది. ప్రస్తుత డీఎస్సీలో దరఖాస్తు సమయంలోనే అభ్యర్థులు అన్ని రకాల అర్హత సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయాలి. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివరాలు కూడా సమర్పించాలి. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన సర్టిఫికెట్లను తొలుత పాఠశాల విద్యాశాఖ పరిశీలిస్తుంది. అనంతరం సాధారణ విధానంలో పరిశీలన ఉంటుంది. ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే ముందే ప్రాధాన్యాలు ఇవ్వాలి. అంటే ఒకే అభ్యర్థి గణితం, సైన్స్ రెండు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకుంటే తొలుత ఏ పోస్టు కావాలో ప్రాధాన్యం పేర్కొనాలి. తుది ఎంపికలో రెండు పోస్టులకు అర్హత సాధిస్తే తొలి ప్రాధాన్యానికి అనుగుణంగా ఎంపిక చేస్తారు. మిగిలినవి రద్దు అవుతాయి. దీనివల్ల పరీక్షల అనంతరం మళ్లీ ప్రాధాన్యాల ఎంపిక వివాదాలు తలెత్తవు. గతంలో తుది ఫలితాలు ప్రకటించాక కూడా పోస్టులు మిగిలిపోతే డీఎస్సీలో తర్వాత మెరిట్‌ను తీసుకునేవారు. అందుకోసం తొలుత ప్రొవిజినల్ జాబితా ప్రకటించేవారు. ప్రస్తుత డీఎస్సీలో నేరుగా తుది జాబితా ప్రకటిస్తారు. పోస్టుకు ఒకరిని చొప్పున ఎంపిక చేస్తారు. ఏవైనా కారణాలతో ఎంపిక చేసినవారు చేరకుండా పోస్టులు మిగిలిపోతే, వాటిని తర్వాత నోటిఫికేషన్‌కు క్యారీ ఫార్వర్డ్ చేస్తారు. మెరిట్‌లో తర్వాత వారికి అవకాశం ఇవ్వరు. దీనివల్ల న్యాయ వివాదాలు ఏర్పడవని అధికారులు చెబుతున్నారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 21 ఏప్రిల్ 2025,
తిథి : శుద్ధ అష్టమి (రా.07:04వ.కు),
నక్షత్రం : ఉ/షాఢ (మ.12:40వ.కు)
బ్రహ్మ ముహూర్తం : తె.04:16ల తె.05:04
రాహుకాలం : ఉ.07:26ల ఉ.09:00,
యమగండం : ఉ.10:33ల మ.12:07,
వర్జ్యకాలం : సా.04:45ల రా.06:34,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 21 ఏప్రిల్ 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:49
సూర్యోదయం : ఉదయం గం. 06:02
జొహార్ : మధ్యాహ్నం గం. 12:19
అసర్ : సాయంత్రం గం. 03:29
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:35
ఇషా : రాత్రి గం. 07:49




జన స్వరం
విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# రోడ్డున పడ్డ వైసీపీ.! శాశ్వత సమాధి ఖాయం.!

అరరె.. ఎంత పనైపోయింది.? వైసీపీ నేతలు రోడ్డున పడ్డారు.! ఇంట్లో పడుకోవడానికి మనశ్శాంతి కరువై, రోడ్డు మీద నిద్ర పోయారు.! ఇదీ, జన బాహుళ్యంలో జరుగుతున్న చర్చ.! కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామికి సంబంధించిన గోశాలలో గోవులు మృత్యువాత పడుతున్నాయంటూ వైసీపీ చేస్తున్న యాగీ అంతా ఇంతా కాదు. గత ఏప్రిల్ నుంచి ఇప్పటిదాకా దాదాపు 190 వరకు గోవులు మృతి చెందాయన్నది వినిపిస్తున్న వాదన. గోశాలలో గోవుల మృతి అత్యంత బాధాకరం. గోవుల మృతికి అనేక కారణాలుంటాయ్. ఏప్రిల్‌లోనూ దాదాపు ఇరవై ఆవులు మృతి చెందాయని లెక్కలు చెబుతున్నాయి. అప్పట్లో ఎవరు అధికారంలో ఉన్నారు.? అంతకు ముందు గోవులు చనిపోవడానికి కారణాలేంటి.? కూటమి హయాంలోనే గోవులు చనిపోతున్నాయన్నది వైసీపీ ఆరోపణ. సాధారణ మరణాలు మామూలేనని కూటమి ప్రభుత్వం, టీటీడీ చెబుతున్నాయి. గోవుల సంరక్షణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని టీటీడీ ఇప్పటికే స్పష్టతనిచ్చిన సంగతి తెలిసిందే. గోశాలను సందర్శించే విషయమై టీడీపీ – వైసీపీ మధ్య రాజకీయ మాటల యుద్ధం నడిచింది. సవాళ్ళు ప్రతి సవాళ్ళ మధ్య.. వైసీపీ నేతలు, గోశాల వైపు పరుగులు తీశారు. అయితే, వేల మందిని వెంటేసుకుని వైసీపీ నేతలు, గోశాల వైపు పరుగులు తీయడంతో, సహజంగానే పోలీసులు, వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. పరిమిత సంఖ్యలో నాయకులకు గోశాల సందర్శన కోసం అనుమతిస్తామని పోలీసులు చెబితే, ససేమిరా అంటూ రోడ్డు మీద బైఠాయించారు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి రోజా తదితరులు. ఈ క్రమంలో రోడ్డు మీద నిద్ర చేసి.. నవ్వుల పాలయ్యారు. గతంలో, హైద్రాబాద్ నుంచి మంగళగిరికి పవన్ కళ్యాణ్ వెళ్ళేందుకు ప్రయత్నిస్తే, అప్పటి వైసీపీ సర్కారు, ప్రత్యేక విమానాన్ని రద్దు చేయించింది. రోడ్డు మార్గాన వెళితే, ఆంధ్రా బోర్డర్‌లో అడ్డుకోవడం, ఈ క్రమంలో రోడ్డు మీద పవన్ కళ్యాణ్ బైఠాయించడం తెలిసిన విషయమే. అదే, వైసీపీ పతనానికి కారణమైంది. అప్పట్లో పవన్ కళ్యాణ్ మీద వైసీపీ నానా విమర్శలూ చేసి, ఇప్పుడు అదే రోడ్డున పడింది వైసీపీ. కర్మ ఎవర్నీ వదిలిపెట్టదు. వైసీపీ ఇవే తరహా రాజకీయాలు చేస్తే, రాజకీయంగా వైసీపీకి శాశ్వత సమాధి తప్పదు.



## ఎడిటోరియల్



జమ్ము సాయి కళ్యాణ్,
పొలిటికల్ అనలిస్టు,
మేనేజింగ్ డైరెక్టర్,
జనస్వరం మీడియా.

## అవమానాలు భరించలేకనే వైదొలుగుతున్నాం

**కాంగ్రెస్ నేతలు తిరుపాల్ రెడ్డి, శివ**



**పులివెందుల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** కొంతకాలంగా అవమానాలు, చీత్కారాలు భరించలేకనే కాంగ్రెస్ నుంచి వైదొలగుతున్నట్లు ఆ పార్టీ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, మంజుల శివలు పేర్కొన్నారు. ఆ మేరకు పార్టీ పదవులకు సభ్యత్వానికి రాజీనామాలు చేసి తమ రాజీనామా పత్రాలను అధిష్టానానికి పంపినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే నాయకులకు విలువ లేదన్నారు. 2024 ఎన్నికలలో ప్రత్యర్థుల నుంచి తమపై ఒత్తిడి వచ్చినా ఏమాత్రం బెదరకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పులివెందుల పట్టణంలో ఏజెంటుగా కూర్చున్నామన్నారు. ఇందుకు మాజీమంత్రి స్వర్గీయ వివేకా సతీమణి వైయస్ సౌభాగ్యమ్మ సాక్ష్యం అన్నారు. తాము తమ శక్తి మేరకు నిలబడి గట్టిగా పోరాటం చేయడం వల్లనే 2024 ఎన్నికలలో కాంగ్రెస్‌కి పదివేల ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి అంకితభావంతో సేవలందించేమన్నారు. కాంగ్రెస్ తలపెట్టే ప్రతి కార్యక్రమంలోనూ ముందంజలో ఉన్నామన్నారు. ఒకరిద్దరు స్వార్థపరుల మాటలు విని కాంగ్రెస్ పెద్దలు మమ్మల్ని పక్కన పెట్టడం బాధిస్తుందన్నారు. ఇటీవల పులివెందుల ప్రాంతంలో ఈదురు గాలుల వల్ల భారీ నష్టం జరిగిందన్నారు. వేల ఎకరాలల్లో ఉద్యాన పంటలు నెలమట్టమయ్యాయన్నారు. కానీ దెబ్బతిన్న రైతులను పరామర్శించేందుకు పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతిలు రాకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారన్నారు. కనీసం వారికి పలకరించే తీరిక కూడా లేదా అంటూ రైతులు ప్రశ్నించారన్నారు. కానీ తాము వారు రాకపోవడానికి గల కారణాలను విశదీకరించినా కాంగ్రెస్ పార్టీ పట్ల రైతులు అసహనం వ్యక్తం చేశారన్నారు. ఇది ఇలా ఉండగా ఇటీవల కాంగ్రెస్ పదవులు కేటాయించిందన్నారు. ఇందులో తమకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీంతో తాము తీవ్ర మనస్థాపానికి గురై పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. ఏ పార్టీలో చేరుతామన్న విషయం త్వరలో ప్రకటిస్తామని తిరుపాల్ రెడ్డి, శివలు తెలిపారు.

## పేదల పాలిట పెన్నిధి.. ముఖ్యమంత్రి సహాయ నిధి

**ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి**



**పులివెందుల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి కొనియాడారు. వేంపల్లి మండలం, వేంపల్లి పటణానికి చెందిన రామడుగు పుల్లయ్యకు 63,024లు, కత్తలూరు గ్రామానికి చెందిన లక్కిరెడ్డి నాగ తులసి రెడ్డి (డెత్) రూ.30,785లు చెక్కులను ఆదివారం లబ్ధిదారుల ఇంటి దగ్గరకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జివి రమణ వేంపల్లి పట్టణ కన్వీనర్ రమేష్, వేమిరెడ్డి, డాక్టర్ డివి సుబ్బారెడ్డి, బొజ్జ మైసూరా రెడ్డి, భాను కిరణ్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



**పులివెందుల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబుతోనే బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యమని బ్రాహ్మణ చైతన్య వేదికపేర్కొంది. సీఎం చంద్రబాబు జన్మదిన సందర్భంగా దేవాలయాలలో బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చైతన్య వేదిక రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరీ ప్రసాదరావు ఆర్చక సంఘం అధ్యక్షులు గోపిక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలలో దూప దీప నైవేద్యం మొత్తం 10000కు పెంచడం వేద పండితులకు గౌరవ వేతనం దేవాలయం కమిటీలలో బ్రాహ్మణులకు ఒకరికీ అవకాశం ఇవ్వడం లాంటివి చేయడం బ్రాహ్మణులకు లబ్ధి చేయడం వల్ల బ్రాహ్మణులకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. పూజలు అనంతరం జన్మదిన కేక్ కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, సొట్టు సాబమూర్తి, అక్షయ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షోభాన్ని సంక్షేమంగా మార్చే మేధావి సీఎం చంద్రబాబు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- ఎంపీ కేశినేని కార్యాలయంలో సీఎం జన్మదిన వేడుకలు
- ఎన్టీఆర్ భవన్‌లో సీఎం పోటో గ్యాలరీ ఏర్పాటు
- కేక్ కట్ చేసిన ఎంపీ కేశినేని శివనాథ్





**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** రాష్ట్రంలో ఏ సంక్షోభం సంభవించిన దాన్ని సంక్షేమంగా తీర్చిదిద్దగల మేధావి సీఎం చంద్రబాబు ఒక్కరే, ఆయన జన్మదినం రాష్ట్రానికి ఒక వరం అంటూ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కొనియాడారు. స్థానిక గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్టీఆర్ భవన్ ఆవరణలో ఏర్పాటు చేసిన చంద్రబాబు ఫోటో గ్యాలరీను ప్రారంభించారు. ఆర్టిస్టు బాలు గీసిన చిత్రాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ గొట్టుముక్కల రఘురామరాజు, టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరాలతో కలిసి కట్ చేసి ప్రజలందరీ తరపున సీఎం చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం చంద్రబాబు చిత్రాలను అద్భుతంగా చిత్రీకరించిన ఆర్టిస్ట్ బాలుతో పాటు ఆయన కుమార్తె సాయిశ్రీని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ సోసైటీ నినాదాన్ని దేశంలో ఎవరూ చేయని విధంగా సీఎం చంద్రబాబు పీ4 విధానంతో ఆచరణలోకి తీసుకువచ్చాడని కొనియాడారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి తోడుగా ఉంటూ ఎన్నో పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు సలహాలు ఇస్తూ దేశాభివృద్ధికి కూడా కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ దేశానికి దశదిశా నిర్దేశించే ఇద్దరు ముగ్గురు నాయకుల్లో సీఎం చంద్రబాబు ఒకరన్నారు. 2019 నుంచి 2024 వరకు దగాపడ్డా రాష్ట్రంలో ప్రజలందరూ చంద్రబాబు విలువ, ఆయన విజన్ అర్థం చేసుకుని అసెంబ్లీ ఎన్నికల్లో అపూర్వ విజయం అందించి సీఎంని చేశారని తెలిపారు. నేడు దేశంలో అందరూ నదుల అనుసంధానం గురించి ఇప్పుడు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు 2014లో రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా లోటులో ఉన్నా గోదావరి కృష్ణ నదులను అనుసంధానం చేసిన గొప్పతనం సీఎం చంద్రబాబు సొంతమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌లో ఐటీ పరిశ్రమలు వచ్చి రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించటానికి కారణం సీఎం చంద్రబాబు అంటూ కొనియాడారు. నవ యువకుడిలా ఆలోచించే సీఎం చంద్రబాబు నిండూ నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని, సీఎంగా రాష్ట్రానికి దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టేందుకు భగవంతుడు ఆశీస్సులు అందించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మాజీ కార్పొరేటర్ ఎరుబోతు రమణ, టీడీపీ సీనియర్ నాయకుల బొప్పన భవకుమార్, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజు, పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతురావు, ఎంఎస్ఎంఈ ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాదిగాని గురునాథం, సంకె విశ్వనాథం, మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్, టీడీపీ నాయకులు నరసింహాచౌదరి, అబీద్ హుస్సేన్‌లతో పాటు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు

- మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు
- రక్తదాన శిబిరం, సేవా కార్యక్రమాలు నిర్వహణ



**పాలకొల్లు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం నుంచి నవ్యాంధ్రప్రదేశ్ వరకు చరిత్ర రాస్తే సగానికి సగం చంద్రబాబు అధ్యాయాలు చరిత్రపుటల్లో నిక్షిప్తమై ఉంటాయని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం స్థానిక మంత్రి నిమ్మల కార్యాలయం ప్రాంగణంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రక్తదాన శిబిరంతో పాటు, పేదలకు పలు సేవా కార్యక్రమాలను మంత్రి రామానాయుడు నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజల తరపున చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. నిరుపేద మహిళలకు చీరలు, దివ్యాంగులకు బియ్యం దుప్పట్లు నిత్యవసరాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలో పని చేయడం తనకు దక్కిన గొప్ప అదృష్టమన్నారు. చంద్రబాబు, వ్యక్తిత్వం, విలక్షణ శైలి, పాలనా అనుభవం గురించి చెప్పాలంటే, పది పుస్తకాలు రాయవచ్చని తెలిపారు. నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆయన సాధించని ఉన్నత శిఖరాలు గాని, దాటని మైలురాళ్ళు గాని లేవన్నారు. గవర్నెన్స్‌లో, టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించిన తొలి నేతల్లో ఒకరుగా.. ఈ గవర్నెన్స్‌కు మార్గదర్శకులన్నారు. చంద్రబాబు నేతృత్వంలో పోలవరం ప్రాజెక్టు, పోలవరం–బసకచర్ల పూర్తయి రాష్ట్రం కరువు రహిత రాష్ట్రంగా మారుతుందని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అన్ని విధాల గాడిలో పెడుతూ ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న చంద్రబాబు అందరికీ ఆదర్శనీయులు అన్నారు. చంద్రబాబు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళుతూ మంచి పాలన అందిస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ నవ్యాంధ్ర సృష్టికర్త చంద్రబాబు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చెందే దిశగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, బోనం చినబాబు, ఉనమట్ల కబర్ది, బోనం నాని, మామిడి శెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కడలి గోపి, తులా రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, బొప్పన హరికిషోర్, పాలవలస తులసిరావు, పీతల శ్రీనివాస్, బిరుదు కోట శేఖర్, ధనాని సూర్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల విద్యార్థులు అద్భుతం



**నంద్యాల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** రాష్ట్రంలో ఇటీవల కాలంలో ఎన్‌టీఏ ప్రకటించిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో నంద్యాలలోని న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవ రెడ్డిలు తెలిపారు. వారి సందర్భంగా మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న అనీషా తబస్సుమ్ అత్యధికంగా 99.37 పర్సంటైల్ సాధించిందని, అదేవిధంగా మరో 7 మంది విద్యార్థులు 90కి పైగా పర్సంటైల్ సాధించారని తెలిపారు. లిఖిత్ 97.62, పర్సంటైల్, స్నేహలతా రెడ్డి 95.03 పర్సంటైల్, సాయి కిరణ్ రెడ్డి 94 పర్సంటైల్, కార్తిక 93.52 పర్సంటైల్, జి మనోజ్ కుమార్ 92.69 పర్సంటైల్, తస్నీమ్ 91.87 పర్సంటైల్, పద్మ మీనాక్షి 91.61 పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరిలో కార్తిక 24, ఎస్.లికిత్ 1010, కే.సంతోష్ 8740, ఆల్ ఇండియా క్యాటగిరీ ర్యాంకులు సాధించినట్లు ప్రకటించారు. కళాశాల నుంచి మొత్తం మీద 23 మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ రాయడానికి అర్హత సాధించారని, ఈ విద్యార్థులందరూ అడ్వాన్స్ పరీక్ష రాయడానికి కళాశాలలో సిద్ధమవుతున్నట్టు తెలిపారు. నంద్యాల ప్రాంత ప్రజలకు సమీపంలో జేఈఈ, నీట్, సీఏ సంబంధిత నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆదరించి, సహకరిస్తున్న విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, వివిధ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, తమ కళాశాల అధ్యాపకులకు న్యూక్లియస్ కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు. మా కళాశాల విద్యార్థుల సంక్షేమం కోసమే పాటుపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని నీట్ ఫలితాలతో పాటు జేఈఈ ఫలితాలను కూడా సాధిస్తామని అందుకు మా అధ్యాపకులు మేము ప్రత్యేక శిక్షణతో విద్యార్థుల కోసం కృషి చేస్తున్నామని ఎందుకు తల్లిదండ్రుల సహకారం ఎంతో బాగుందని తెలిపారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి



**పులివెందుల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** వైఎస్సార్ కడప జిల్లా పెద్దముడియం మండలం చిన్నముడియంలో విషాదం నెలకొంది. పిడుగు పాటుకు దండు బాను ఓబులేసు (24) మృతి చెందాడు. తన పొలంలో కొర్ర పంటకు నీరు కట్టేందుకు వెళ్లినప్పుడు పిడుగు పడటంతో ఓబులేసు మృతి చెందాడు. మృతుడు ఎస్.ఉప్పలపాడులో నివాసం ఉంటున్నట్లు సమాచారం. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్రానికి దారి చూపే దార్శనికుడు సీఎం చంద్రబాబు

- నవ్యాంధ్ర రూపశిల్పి నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుంది..
- ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు..



**ఏలూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా, ప్రతిపక్ష నేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ రికార్డే అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన చంద్రబాబు సాధించిన విజయాల్ని తెరిచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు అవిశ్రాంత కృషి క్రమశిక్షణ కనిపిస్తాయన్నారు. అవి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని, సమతూకం చేసుకుంటూ, పరిపాలనలో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలన్నది చంద్రబాబు తరచూ చెప్పే మాట అని, అది చెప్పడమే కాదు దానిని ఆయన ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అపార పరిపాలన అనుభవం, దార్శనికత ఉన్న చంద్రబాబు నేతృత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు ఎన్నో ఆటుపోట్లను సైతం ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. కిందపడిన ప్రతిసారి అంతే ఉత్సాహంతో పోరాటం ప్రారంభించి మళ్లీ గెలిచి చూపించారు. అది ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పరిపాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం – పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సప్ గవర్నమెంట్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన స్థాపించిన స్వయం సంఘాలు, గ్రామీణ పేదల మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయగాధలు తెలుసుకోవడానికి దేశ విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిన సీఎం చంద్రబాబు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. గత వైసీపీ పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత చేపట్టడం, తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఊరుకుపోయిన యువతకు, మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేయడం, పెట్టుబడిదారుల్లో మళ్ళీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమలు తేవడం వంటి కీలక బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని కోరుతూ వారికి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున యావత్ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నారా శేషు, జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్లా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శులు సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, పల్లి విజయ్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ విషయంలో వైసీపీది ద్వంద వైఖరి : బీటెక్ రవి



**పులివెందుల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో వైసీపీ రాదంతం చేస్తుంది, లోకసభలో వ్యతిరేకంగా రాజ్యసభలో అనుకూలంగా ఓటు వేసింది వైసీపీనే, ముస్లింలను నమ్మించి మోసం చేసిందని టీడీపీ ఇంచార్జి బిటెక్ రవి ధ్వజామెత్తారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమిలో ఉండబట్టే మేము వక్ఫ్ బోర్డు ఆస్తులకు అనుకూలంగా ఓటు వేశామని, వైసీపీ లాగా ద్వంద వైఖరి అవలంబించ లేదన్నారు. ఒకే దాని మీద నిలబడినామని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు విషయంలో సీఎం చంద్రబాబు కొన్ని సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని, కేంద్ర ప్రభుత్వం కూడా మేము చెప్పిన సవరణలకు ఆమోదం తెలిపిందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులు అధైర్యపడొద్దని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల విషయంలో ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండానే సవరణలు చేసిందని తెలిపారు. పులివెందులలో ముస్లింలకు వైసీపీ చేసింది శూన్యమని, 40 ఏళ్ల నుంచి పులివెందులలో వైఎస్ కుటుంబానికి అండగా ఉన్నా కూడా ముస్లింలకు చేసింది శూన్యమన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలను కూడా కూటమి ప్రభుత్వం పరిష్కారం చేసి పులివెందుల ముస్లిం సోదరులకు అండగా నిలిచిందన్నారు. ఈద్గా భూములను సర్వే చేసి ముస్లిం సోదరులకే కేటాయించారని, ఇది కూటమి ప్రభుత్వానికి ముస్లిం సోదరుల మీద ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు. కరోనా సమయంలో పులివెందుల వైసీపీ మైనార్టీ నాయకుడు రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే కూడా వైఎస్ కుటుంబం చూడటానికి కూడా పోలేదని గుర్తు చేశారు. టీడీపీకి ఓట్లు వేయకున్న కూడా కరోనా సమయంలో ధైర్యంగా రసూల్ తమ్ముడు ఇస్మాయిల్ చనిపోతే చూడటానికి వెళ్ళినట్లు తెలిపారు. ఇంకానైనా వైసీపీ డ్రామాలు ఆపితే బాగుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ హౌస్ డైరెక్టర్ మహబూబ్ బాష, ఖాసీం, టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజ రెడ్డి, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో.. సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు






**శ్రీశైలం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలంలో సీఎం చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు అభిషేకాది అర్చనలు అమ్మవారి కుంకుమార్చనాది విశేష పూజలు నిర్వహించారు. అదేవిధంగా రథశాలవద్ద గంగాధర మండపం ముందు శ్రీ భ్రమరాంభమల్లికార్జునస్వామి వార్లకు చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఒక సంవత్సరానికి ఒక కొబ్బరికాయ చొప్పున 75 సంవత్సరాలకు 75 కొబ్బరికాయలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమణ, బూత్ కన్వీనర్లు అలాగే టీడీపీ అభిమానులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీశైలానికి భక్తుల తాకిడి

### కళకళలాడుతున్న క్షేత్ర మాడ వీధులు



**శ్రీశైలం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** శ్రీశైలమహాక్షేత్రం భక్తులతో కళ కళ లాడుతుంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామివార్లను దర్శిం చుకునేందుకు శ్రీశైలం తరలివచ్చారు. శనివారం రాత్రికే క్షేత్రంలో భక్తుల సందడి ప్రారంభమైంది. ఆదివారం వేకువజామునే భక్తులు పవిత్ర పుణ్య నది పాతాళ గంగలో పుణ్య స్నానాలాచరించి 3 గంటల నుంచి స్వామివార్ల దర్శనాలకు బారులు తీరారు. ఆర్జితసేవా కర్తలకు అభిషేకాది పూజలనతరం విడతాల వారిగా స్వామిఅమ్మవార్ల దర్శనానికి వీలు కల్పించారు. భక్తులతో శీఘ్ర, అతిశీఘ్ర, ప్రత్యేక క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లలో అల్పాహారం మంచినీటిని అందిస్తూ తృప్తికరంగా స్వామివార్లను దర్శించుకునే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నారు. భక్తులతో ఆలయప్రాంగణం ఆధ్యాత్మికతను సంతరించుకుంది. శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకుని భక్తులు పునీతులవుతున్నారు. సుమారు 50వేల మంది భక్తులు స్వామివార్లను దర్శించుకుని ఉంటారని ఆలయ అధికారులు అంచనా. భక్తుల రద్దికారణంగా క్షేత్రమాడ వీధులు కళకళ లాడుతున్నాయి.

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**విఆర్ పురం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** రేఖపల్లి టీడీపీ కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాత్రి పగలు శ్రమిస్తున్న సీఎం చంద్రబాబుకు సంపూర్ణ ఆయుష్షును, ఆనందాన్ని ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి అన్నారు. 'ప్రజలే చంద్రబాబు బలం... ప్రజల కోసమే ఆయన జీవితం.. నవనిర్మాణ దీక్ష దక్షుడు.. అమరావతి రూపశిల్పి చంద్రబాబు' అని కొనియాడారు. రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలన చేయాలని చంద్రబాబు పెట్టుకున్న సంకల్పం నెరవేరాలని కోరుకుంటున్నానని, నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రబాబు నాయకత్వంలో ఎక్కువ పర్యాయాల పాటు ప్రజలకు సేవలు అందించాలని భావిస్తున్నాను' అని అన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీను మాట్లాడుతూ అలుపెరగని శ్రామికుడైన చంద్రబాబు సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్ర నరేష్, బొర్ర సూరి, బొర్ర నరసింహారావు, శంకర్రావు, బురఖా కన్నారావు బీరక ప్రకాశరావు, పెందుర్తి సుదర్శన్, ముత్యాల సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబవుతున్న ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లు









**చింతపల్లి, ఏప్రిల్ 20 (జనస్వరం) :** మన్యం ఆరాధ్య దైవం చింతపల్లి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం విజయవంతంగా జరగేందుకు అవసరమైన ఏర్పాట్లను సుందరంగా ముస్తాబవుతుంది. ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దురియ హేమంత్ కుమార్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పసుపులేటి వినాయకరావు, పోతురాజు బాలయ్యల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ జాతర ఏర్పాట్లు ముమ్మరంగా చేపడుతున్నారు. శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం ఆవరణంలో ధ్వజాల తోరణాలతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. జాతరకు విచ్చేసే భక్తులు, ప్రేక్షకులు కనువిందు చేసేలా ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో రంగురంగుల రంగుల రాట్నలు, చిన్నపిల్లలు కనువిందు చేసే రంగుల ఏర్పాట్లు చేశారు. భక్తులు, ప్రేక్షకులు ఈ రంగుల రాట్నలను చూసేందుకు ప్రత్యేకంగా కుటుంబ సమేతంగా విచ్చేసి ఆస్వాదిస్తుంటారు. అదే క్రమంలో సంతబయలు నుంచి పాత బస్టాండ్ కూడాలి, జిల్లా పరి షత్ పాఠశాల ఆవరణంతో పాటు టీ జంక్షన్ మీదుగా సాయిబాబా ఆలయం, జిల్లా పరిషత్ అతిథి గృహం వరకు రంగురంగుల విద్యుత్ కాంతులు అమర్చారు. భక్తులు, ప్రేక్షకులు విద్యుత్ కాంతులను ప్రత్యేకంగా చూస్తూ సెల్ ఫోన్లలో సెల్ఫీలు తీసుకుంటూ ఆనందంతో కేరింతలు ఉత్సావభరితంగా అలరించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడంతో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది. జాతరలో ఎక్కడ ఎటువంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తు న్నారు. భక్తులు, ప్రేక్షకులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఇప్పటికే సిఐ వినోద్ బాబు ఉత్సవ కమిటీకి సూచించారు. ముఖ్యంగా, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాం తాల్లో తాగునీటి అవసరాలను తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ముఖ్య మైన కూడలిలలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు, రాత్రిలో వాహనాలను నియంత్రించడం, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పోలీస్ శాఖ తీసుకుందని తెలిపారు. జాతర సమయంలో ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనుకోకుండా ఏదైనా ఘటన చోటు చేసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## "బసవతారకం"లో ఘనంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు






**హైదరాబాద్, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సీబీఎన్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు మనుమలు నందమూరి కృష్ణ చైతన్య, గారపాటి శ్రీనివాస్ హాజరయ్యారు. వారు హాస్పిటల్ ఆవరణలో ఉన్న ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నందమూరి కృష్ణ చైతన్య మాట్లాడుతూ, "75 సంవత్సరాల వయస్సులోనూ చంద్రబాబు అపారమైన ఉత్సాహంతో పని చేస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆయన అంకితభావం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని," తెలిపారు. అమరావతిని హైదరాబాదు స్థాయిలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యం అభినందనీయమన్నారు. గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, "టీడీపీని ప్రజల్లోకి తీసుకెళ్లిన ఎన్టీఆర్ తర్వాత దానిని నిలబెట్టి, పార్టీని, రాష్ట్రాన్ని క్రమశిక్షణతో ముందుకు నడిపించిన ఘనత చంద్రబాబుకు చెందుతుంది. ఆయన నాయకత్వం గొప్పదని, ఈ వయస్సులోనూ ప్రజల కోసం కృషి చేస్తున్న తీరుతో ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని" అన్నారు. వేడుకల అనంతరం హాస్పిటల్ వసతిగృహంలో బస చేస్తున్న పేద రోగులకు పండ్లు, మధ్యాహ్న భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.ఫణి కోటేశ్వరరావు, అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్ డా. కల్పనా రఘునాథ్, సీబీఎన్ ఫోరం ప్రతినిధులు, పార్టీ అభిమానులు, హాస్పిటల్ సిబ్బంది, రోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భైంసా బుద్ధ విహార్ జ్ఞానం వైపు తీసుకుపోతుంది

- భైంసా బుద్ధ విహార్ కమిటీ సభ్యులతో విహార్ కు కొత్త వెలుగు
- పట్టణ సీఐ గోపీనాథ్



**భైంసా, ఏప్రిల్ 20 (జనస్వరం) :** పట్టణంలోని బుద్ధ విహార్‌లోని ఆదివారం విద్యార్థులు బౌద్ధ ప్రజలు శ్రమినర్ ఆకాశ్ పాండు రాంగ్ కలసి బుద్ధ వందనాలు చేశారు. పట్టణ సీఐ గోపీనాథ్ బుద్ధ విహార్ చేరుకొని బుద్ధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమ్ ఆర్మీ సభ్యులు ఆధ్వర్యంలో బుద్ధ విహార్‌కు వచ్చిన వారికి పులిహోర పంపిణీ చేశారు. సీఐ గోపీనాథ్ మాట్లాడుతూ గౌతమ బుద్ధుని బోధనలు ఒక వ్యక్తి జీవితాన్ని ప్రశాంతంగా మార్చడానికి మార్గనిర్దేశం చేస్తాయన్నారు. మనిషికి నిజమైన ఆనందం లభించేది అతడి ఆలోచనలోనే ఉంటుందని, బుద్ధుడు చూపిన శాంతి మార్గం నేటికి స్ఫూర్థిదాయకంగా ఉందని వారు తెలిపారు. బుద్ధుడు జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రశాంతమైన జీవితం గడపాలని వారు సూచించారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గడ్డేన్న కాక



**భైంసా, ఏప్రిల్ 20 (జనస్వరం) :** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి గడ్డి గడ్డేన్న కాక వర్ధంతి ఆదివారం దేగాం గ్రామంలో తన నివాసంలో కుటుంబ సభ్యులతో పాటు కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల మధ్య నిర్వహించారు. అనంతరం బస్టాండ్ దగ్గర ఉన్న గడ్డేన్న కాక విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక మార్కెట్ యార్డు ఛైర్మన్ ఆనంద్ రావ్ పటేల్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ మంత్రి దివంగత గడ్డేన్న కాక అని కొనియాడారు. గడ్డేన్న కాక అడుగుజాడల్లో ముందుకు సాగుతామని వారు కోరారు.

## తాపీ మేస్త్రీ కుమారుడికి జేఈఈలో అద్భుత విజయం

### ఆలిండియా ర్యాంక్ 385 సాధించిన బోగి సంతోష్



**పాల్వంచ రూరల్, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఒక తాపీ మేస్త్రీ కుమారుడు అఖిల భారత స్థాయిలో చరిత్ర సృష్టించాడు. ఖమ్మం జిల్లా లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బోగి సంతోష్, ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 385 సాధించి ప్రతిభ చూపించాడు. సంతోష్ తండ్రి బోగి లక్ష్మయ్య తాపీ మేస్త్రీగా దైనందిన శ్రమజీవిగా పనిచేస్తున్నారు. తల్లి విజయలక్ష్మి. తల్లిదండ్రుల కష్టాలను నమ్మిన సంతోష్, కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి, ఎంతో పట్టుదలతో జేఈఈ మెన్స్ పరీక్షకు సిద్ధమయ్యాడు. పరీక్ష ఫలితాల్లో తన ప్రతిభను చూపించి, దేశవ్యాప్తంగా 385వ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు, బంధువులు, కాలేజీ అధ్యాపకులు అతడిని హర్షాతిరేకాలతో అభినందించారు. గ్రామస్థులు కూడా గర్వంగా స్పందిస్తూ యువతకు సంతోష్ ఆదర్శంగా నిలిచాడని ప్రశంసించారు. ఈ విజయం, పట్టుదలతో సాధించిన విజయానికి నిదర్శనమని, కష్టజీవుల కుటుంబాల్లోనూ విద్యావిజయాల వెలుగు వెలుగుతోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# కొమ్మంగిలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**చింతపల్లి, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఏపీ సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు కొమ్మంగి పంచాయతీ వార్డు సభ్యుడు చల్లంగి శ్రీను ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి ప్రజల ఆశీస్సులతో రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్ అర్టిఫీషియల్ టెక్నాలజీ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని అభివర్ణించారు. రాష్ట్రంలో బడుగు బలహీన పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో అపనిందలు మోసారని, నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడి బడుగు బలహీన వర్గాలతో పాటు బీసీ సంక్షేమ అభివృద్ధి కోసం అభివృద్ధి పథకాల అందించడమే కాకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిర్వాసితులందరికీ న్యాయం జరగాలి

**సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులి సంతోష్ కుమార్**




**విఆర్ పురం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల సంవత్సరాలుగా వరదలకు గురై తీవ్రంగా నష్టపోతున్న నిర్వాసితులను గుర్తించడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులి సంతోష్ కుమార్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పంకు సత్తిబాబు అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వి.ఆర్.పురం మండలం రామవరం గ్రామంలో ఉన్న కుటుంబాలన్నీ ఇప్పటికీ పునరావాస ప్యాకేజీ జాబితాలో చేర్చలేదని తెలిపారు. గ్రామస్తులు ఎన్నిసార్లు అధికారులను వినతులు చేసుకున్నా, ఒక ఐఏఎస్ అధికారి స్వయంగా గ్రామానికి వచ్చి హామీ ఇచ్చినా, ఇంకా సమస్య పరిష్కారం కాలేదని విమర్శించారు. అలాగే, గతంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట గ్రామస్థులు దీక్షలు చేసినప్పుడు ప్రాజెక్టు అధికారి హామీ ఇచ్చినా, ఇప్పటికీ మిస్ అయిన కుటుంబాలను గుర్తించకపోవడం దారుణమన్నారు. “ఇప్పుడు మళ్లీ సగం కుటుంబాలకే గ్రామ సభ పెడతామని, స్ట్రక్చర్ వాల్యుయేషన్ చేస్తామని చెప్పడం, మిగతా కుటుంబాలను మోసం చేయడమే,” అని ఆరోపించారు. అదేవిధంగా, గ్రామాల్లో భూముల సమస్యలు, అర్ అండ్ అర్ సమస్యలు వందలమందికి ఉన్నాయని, వాటిని ఎన్నిసార్లు చెప్పినా పరిష్కారం కరువై ప్రజలు ఏమి చేయలేని పరిస్థితిలోకి నెట్టివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం ఇలాగే కొనసాగితే ప్రజలు తిరగబడే స్థితికి చేరుకుంటారని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లానాయకులు సున్నం రాజులు, సోయం చినబాబు, ఎంపీపీ కారం లక్ష్మి, మండల నాయకులు కారం సుందరయ్య, గుండిపూడి లక్ష్మణరావు, వడ్లాది రమేష్, కదల కొండారెడ్డి, పొడియం శ్రీరామమూర్తి, తోడం రాజు, కమ్మచ్చిచ్చు సత్యనారాయణ, సీరపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఘనంగా ఈస్టర్ వేడుకలు..

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** భవానిపురం ఫిలదేల్ఫియా ఎ జి చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాస్టర్ జాకబ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే సుజనా చౌదరి క్రైస్తవులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ సర్వ మానవాళికి ఏసుక్రీస్తు లోక రక్షకుడని కొనియాడారు. కూటమి ప్రభుత్వం సర్వ మతాలకు సమాన ప్రాధాన్యత, గౌరవం ఇస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన పశ్చిమ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కులమతాలకతీతంగా తమ పాలన ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలనేదే తన అభిమతం అన్నారు. పశ్చిమంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నానని సుజనా చౌదరి స్పష్టం చేశారు. నియోజవర్గంలో ఎవరికి ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ వేడుకల్లో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, కూటమి నేతలు పాల్గొన్నారు.

# మనుషుల్లో దేవుడు.. ప్రజల సేవకై పుట్టిన మహనీయుడు.. సీఎం చంద్రబాబు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో పండుగ వాతావరణంలో వేడుకలు
- 75 వసంతాల సందర్భంగా 75 కేజీల కేక్ ను కట్ చేసి చంద్రన్నకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు




**మంగళగిరి, ఏప్రిల్ 20 (జనస్వరం) :** మనుసుల్లో దేవుడు ప్రజల సేవకై పుట్టిన మహనీయుడు పేదల బాంధవుడు.. అభివృద్ధి ప్రధాత, స్వర్ణాంధ్ర స్వాప్నికుడు, నవ్యాంధ్ర రథసారథి మన విజనరీ లీడర్ చంద్రన్న పుట్టిన రోజు వేడుకలను ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వహించారు. ఆయన 75 వసంతాలను పురస్కరించుకొని చైర్మన్‌లు వీరంకి గురుమూర్తి, డూండీ రాకేష్‌లు ఏర్పాటు చేసిన 75 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి సీఎం చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఒక వ్యక్తి కాదని, ఆయన ఒక వ్యవస్థ అని.. అభివృద్ధి, సంక్షేమమే ఆయన ధ్యేయమని, పేద బడుగు బలహీన వర్గాల సాధికారతే ఆయన లక్ష్యమని.. అటువంటి గొప్ప నాయకుడు ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని కోరారు. పీ4 సూత్రాన్ని ముందుకు తీసుకెళ్లి సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉన్నతి కోసం కేవలం నాలుగు గంటలు నిద్రిస్తూ.. 20 గంటలు శ్రమిస్తున్న మహోన్నత వ్యక్తి మన చంద్రబాబు నాయుడన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఇటువంటి గొప్ప నేతకు తెలుగు ప్రజల ఆశీస్సులు ఉండి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలన్నారు. బాబు అంకితభావం, దూరదృష్టి ఏపీని ప్రగతి పథంలో నడిపిస్తుందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆధునిక ఆంధ్రప్రదేశ్‌కు బాటలు వేస్తున్న విజనరీ లీడర్ చంద్రన్న అని అన్నారు.. నాడు 2020 లక్ష్యంతో పని చేసి ఐటీకి హైదరాబాద్‌ను హబ్‌గా మార్చారని, నేడు విజన్ 2047తో దేశంలోనే ఏపీని నెంబర్ వన్ రాష్ట్రంగా మార్చడమే కాక.. జాతి గర్వపడేలా మనల్ని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. అనంతరం చంద్రన్న పాలనలో జరిగిన సంక్షేమం అభివృద్ధిపై ఏర్పాటు చేసిన బ్యానర్‌లను తిలకిస్తూ.. ఒక్కొక్కదాన్ని వివరిస్తూ నేతలు ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మంత్రి అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, ఏఎస్ రామకృష్ణ, చైర్మెన్‌లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి గురుమూర్తి, హజ్ కమిటీ చైర్మెన్ హాజీ హసన్ బాషా, గుమ్మడి గోపాలకృష్ణ, గొట్టిముక్కల రఘురామరాజు నేతలు ఏవీ రమణ, బుచ్చి రాంప్రసాద్, కోమటి జయరాం, వందనాదేవి, కోవెలమూడి రవీంద్ర, పాతర్ల రమేష్, రాజశేఖర్, ఎస్పీ సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చారిత్రాత్మక నిర్ణయం : మంత్రి నిమ్మల

- ఘనంగా సంబరాలు నిర్వహించిన డీఎస్సీ ఉచిత శిక్షణ అభ్యర్థులు
- మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ కటౌట్‌లకు పాలాభిషేకం




**పాలకొల్లు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు పుట్టినరోజు కానుకగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను మంత్రి లోకేష్ విడుదల చేయడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులో 78 రోజులుగా మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి డీఎస్సీ ఉచిత కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలతో శిక్షణ కేంద్రంలో అభ్యర్థులు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఈ వేడుకల్లో పాల్గొన్న మంత్రి రామానాయుడుకు తినిపించారు. అభ్యర్థులు ఒకరికొకరు తినిపించుకున్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ కటౌట్‌కు పాలాభిషేకం నిర్వహించారు. ప్లే కార్డులు ప్రదర్శించి థాంక్యూ సీఎం థాంక్యూ అంటూ నినాదాలు చేశారు. దాదాపు రెండు నెలలకు పైగా డీఎస్సీ ఉచిత తరగతులు నిర్వహిస్తున్న మంత్రి రామానాయుడుకు అభ్యర్థులందరూ మూకుమ్మడిగా కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ డీఎస్సీ అంటే చంద్రబాబు.. చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత చేసిన మొదటి తొలి 5 సంతకాల్లో డీఎస్సీ ఒకటన్నారు. ఈ విద్యా సంవత్సరం కు ముందుగానే డీఎస్సీ నిర్వహించి 16347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో లక్ష ఎనభై వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. మంత్రి లోకేష్ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వన్ క్లాస్, వన్ టీచర్ విధానంతో రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం అయ్యేలా మంత్రి లోకేష్ విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి రామానాయుడు చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వాన్ని మరోసారి నిరూపించామని తెలిపారు. తెలంగాణలో డీఎస్సీలో మొదటి స్థానం సాధించి ఉపాధ్యాయ వృత్తిని సాధించిన మహాలక్ష్మి, నగేష్‌లు మాట్లాడుతూ మంత్రి రామానాయుడు నిర్వహిస్తున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ వెలకట్టలేనిదని, ఎంత వెచ్చించిన ఇటువంటి కోచింగ్ ఎక్కడ ఉండదన్నారు. కృషి పట్టుదలతో చదివి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అభ్యర్థులు మాట్లాడుతూ పాలకొల్లులో మంత్రి రామానాయుడు డీఎస్సీ ఉచిత కోచింగ్ తరగతులను దాదాపు రెండు నెలలకు పైగా నిర్వహిస్తున్నారని, సుమారు వెయ్యి మందికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించారని తెలిపారు. శిక్షణ సమయంలో భోజనాలు, అల్పాహారం, బాదంపాలు వంటివి అందిస్తూ అన్ని సౌకర్యాలతో ఉత్తమ అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన ఇప్పించడం పట్ల కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. తమకు ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చినా రాకపోయినా ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన రామానాయుడు పేరు చరిత్రలో ఒక పేజీలో నిలిచిపోతుందంటూ గర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు, కోచింగ్ సెంటర్ ప్రిన్సిపల్ డి నాగలింగేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, జి వీరాస్వామి, పీతల శ్రీనివాస్, ముగ్గుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న అంబేద్కర్ ఆశయాలను గౌరవిస్తుంది బీజేపీయే

**ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి**




**నెల్లూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** నగరంలోని గోమతి నగర్, ఇంద్రావతి మినీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మేధావుల సదస్సులో భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదోని ఎమ్మెల్యే, బీజేపీ నేత డాక్టర్ పీవీ పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “జాతి గర్వించదగ్గ మహనీయుడు అంబేద్కర్ అని అడుగడుగునా అవమానపరిచిన పార్టీ కాంగ్రెస్ అని ఆయనను చట్టసభల్లో అడుగు పెట్టకుండా ఓడించింది. మంత్రి పదవికి అర్థాంతరంగా రాజీనామా చేయాల్సిన పరిస్థితికి గురి చేసింది కాంగ్రెస్ పార్టీనే. ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో చేయడానికి నిరాకరించి, ఆయన భార్యకు ఖర్చుల బిల్లులు పంపిన దుర్మార్గపు చరిత్ర కాంగ్రెస్ ఆయనను ఓడించిన వ్యక్తికి పద్మభూషణ్ ఇవ్వడం దారుణం. నెహ్రూ, ఇందిరా గాంధీలు తామే తాము భారతరత్నగా ప్రకటించుకున్నారు కానీ అంబేద్కర్ కి ఇవ్వలేదు. అంబేద్కర్‌ని నిజంగా గౌరవించింది బీజేపీ మాత్రమే. 1989లో అటల్ బిహారీ వాజపేయి చేసిన ప్రతిపాదనతోనే ఆయనకు భారతరత్న లభించింది. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంబేద్కర్ పుట్టిన, చదివిన, బౌద్ధ దీక్ష తీసుకున్న, మరణించిన, అంత్యక్రియలు జరిగిన ప్రాంతాలను పంచ తీర్థాలుగా ప్రకటించి అక్కడ స్మారకాలు నిర్మించారు. రాజ్యాంగాన్ని తమ కుటుంబ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ అనేకసార్లు సవరించింది. కానీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేసిన ఎనిమిది రాజ్యాంగ సవరణలు అన్ని సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసమే. బీసీ రిజర్వేషన్లను ఎప్పటికప్పుడు అడ్డుకుంది కాంగ్రెస్. న్యాయవ్యవస్థను తమ స్వప్రయోజనాలకు వాడుకుంది. నిజాయితీ గల న్యాయమూర్తులను బదిలీల పేరుతో వేధించింది” అని తెలిపారు. ఇకపై బీజేపీ కార్యకర్తలందరూ ఈ చరిత్రను, నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పార్థసారథి పిలుపునిచ్చారు. “గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారు. అన్ని వర్గాలకూ సమన్యాయం జరుగుతోంది. మోదీ పాలనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బీజేపీ కార్యకర్తలు తిప్పికొట్టాలి. ప్రజలకు నిజాలు వివరించాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపు రెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ డి విల్సన్, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ ఏవీ రెడ్డి, సందీప్ కిషన్, అడ్వకేట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమల, భరత్ కుమార్ యాదవ్, ఆంజనేయ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్రీనివాసులు, ఆంజనేయ రెడ్డి, పుట్లూరు శ్రీనివాసులు, పెంచలయ్య, నరసింహ నాయుడు, నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు గడ్డం విజయకుమార్, యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శులు దాసరి ప్రసాద్, చిలక ప్రవీణ్, ఓబిసి మోర్చా జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, గిరి కుమార్ గౌడ్, రాఘవేంద్ర, కరణం సుభాషిని, అశోక్, వినయ్ నారాయణ, మారం విజయలక్ష్మి, మండల అధ్యక్షులు మదన్, పద్మ, వెంకటేష్, మింగ కిరణ్, కైలాసం శ్రీనివాసుల రెడ్డి, బాలయ్య గౌడ్, యాకసిరి ఫణి రాజు, ప్రవీణ రెడ్డి, డాక్టర్లు, లెక్చరర్లు, న్యాయవాదులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు స్థానిక ఆటోనగర్‌లోని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ పాల్గొని కేక్ కట్ చేసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపి, పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ మాట్లాడుతూ “సమకాలిన భారత రాజకీయాల్లో మేరునగ ధీరుడు 75 సంవత్సరాల జీవిత ప్రస్థానం, 46 సంవత్సరాల రాజకీయ ప్రస్తానం ఆయన సొంతం, ఈనాటి భారత రాజకీయాల్లోనే ఎన్నదగిన వ్యక్తి, ఒక రాష్ట్ర రాజకీయాలే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా ఆయనకు ఆయనే శాటి, చాలా సుదీర్ఘమైన అనుభవం, సుదీర్ఘ కాలం ప్రజల్లో మమేకమైన పనిచేసిన తీరు ఇలాంటి వ్యక్తిని పోల్చబడిన వ్యక్తి మరొకరు అతి తక్కువ మంది కనపడతారు. ఇప్పటి మనం చూశాం ఎన్నో ఒడిదుడుకులను ఆయన ఎదుర్కొన్నారు. సామాన్యమైన ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన వ్యక్తి తన స్వశక్తి మీద ఆయనకున్న అనుభవం ద్వారా ఇంతటి గొప్పటి కీర్తిని పొందటమనేది చరిత్రలో లిఖిందగ్గ విషయం. గొప్ప దార్శనీకుడు, ఒక విజన్ ఏ విధంగా ప్రజలకు లబ్ధిచేకూరిందనేది సైబరాబాద్ సిటీ నిర్మాణమే మనకి సాక్ష్యం. ఈనాడు తెలంగాణ ప్రజలకి ఒక పట్టుకొమ్మగా, ఒక వరంగా హైదరాబాద్, సైబరాబాద్ తీర్చిదిద్దంటే చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం మనకు కనపడుతుంది. ఆయన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు, ఓటమి, గెలుపు మరి ఆయన ఈ 46 ఏళ్లలో ఎవరికీ కూడా అలాంటి అనుభవాలు లేవు, ఎప్పుడు ఓటమి సంభవించినా మళ్లీ నిరంతరమైన పరిశ్రమ ద్వారా మళ్లీ పైకి రావటమనేది చూశాం. ఆయన కళ నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఈ రాష్ట్ర ప్రజలకి మంచి చేకూర్చాలని, 2029 కల్లా ఈ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాలి.. స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం కావాలి.. 2004లో నిలిచిపోయిన స్వర్ణాంధ్రప్రదేశ్, 2019లో మళ్లీ వేగం మళ్లీ రెండోసారి కూడా అవరోధం కలిగింది, కానీ నేడు చంద్రబాబు చాలా నమ్మకంగా ముందుకెళ్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోటి, కూటమి పార్టీల సహకారంతోటి అతి సత్వరం పేద ప్రజల ఆర్థిక అభ్యున్నతికి ఆయన కంకణం కట్టుకుని ముందుకు వెళ్తున్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్రప్రదేశ్ చేయాలని 2047 కల్లా తలసరి ఆదాయాన్ని 50లక్షలకు తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్ష, గతంలో ఆయన చేసింది చూశాం, ఆ నమ్మకంతోనే ప్రజలున్నారు, చంద్రబాబుని మనం ఏమాత్రం అలక్ష్యం చేయకుండా రాబోయే పదేళ్లపాటు ఆయన్ని సీఎంగా స్థిరపరచుకోగలిగితే మన కళలు, మన ఆకాంక్షలు, మన పిల్లల భవిష్యత్తు ఆయన చేతుల్లో సాకారం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఈ ప్రపంచంలో తెలుగువారు ఎక్కడున్నా గర్వంగా తలెత్తుకుని తిరగగలిగే విధంగా చేయగలిగిన ఒక సమర్థమైన, అవగాహన కల్గిన, దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు. చంద్రబాబుని జైల్లో వేసినప్పుడు ప్రపంచంలోని 80 దేశాల్లో ఆయన బయటకు రావాలని, లక్షలాది మంది జనం వచ్చినది మనం గుర్తుచేసుకుంటే ఆయనకి జనంలో ఎంతటి ఆదరణ ఉందనేది మనకు కనపడుతుంది” అని అన్నారు. మాజీ ఉడా చైర్మన్, సీనియర్ నాయకులు తూమాది ప్రేమనాథ్ మాట్లాడుతూ చంద్రబాబు ఆయన పుట్టినరోజు రాష్ట్ర ప్రజలకన్నా భావితరాలకు, యూత్, ఫ్యూచర్ జనరేషన్‌కి ఒక పర్వదినం, ఆయన చేసిన ఐటీ అభివృద్ధి ద్వారా ఒక పెద్ద ఉపాధి గని సృష్టించింది మనందరికీ తెలుసు. ఈరోజున అమరావతి నగర నిర్మాణంగాని, రాజధానిలో రాబోయే రానున్న క్రీడా సిటీ, టూరిస్ట్ సిటీ ఇవన్నీ భావితరాలకి ఉపాధి గనులు సృష్టించబడుతున్నాయన్నారు. రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఈ శతాబ్దపు అత్యున్నత నాయకుల్లో ఒకరైన చంద్రబాబుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఒక మంచి నాయకుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రం యావత్తు, ప్రపంచంలో తెలుగుజాతి యావత్తు కూడా ఒక పండుగ వాతావరణం నెలకొని ఉందని, రాష్ట్రంలో ఎప్పటికప్పుడు సాంకేతిక అభివృద్ధిని అందిపుచ్చుకుని తెలుగుజాతిని ప్రపంచంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దటం ఆయన ఒక్కడి వల్లే సాధ్యమని, ఆయన ఆకాంక్షకు మనమందరం అండగా ఉండాలన్నారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. రాష్ట్ర పార్టీ కార్యదర్శి గన్నే ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు “ఆయన ముఖ్యమంత్రిగా ఇది నాలుగో పర్యాయం, సంయుక్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సైబరాబాద్‌ను నిర్మించారు. అలాగే నేడు విడిపోయిన మన ఆంధ్ర రాష్ట్రంలో మరో రాజధాని అమరాతిని నిర్మించేందుకు కంకణం కట్టుకున్నారు. అన్ని ప్రాంతాలను సమదృష్టితో చూస్తూ రాష్ట్రం మొత్తం అభివృద్ధి చెందాలని కోరుకునే వ్యక్తి చంద్రబాబు” అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, నాయకులు యెర్నేని వేదవ్యాస్, మరుపిళ్ల తిరుమలేష్, సోలంకి రాజేంద్ర జైన్, పొన్నం రవికుమార్, గొల్లపూడి నాగేశ్వరరావు, ముక్కంటి నారాయణమ్మ, పామర్తి కిశోర్ బాబు, చలసాని రమణ, కోడూరు ఆంజనేయవాసు, దేవరపల్లి ఆంజనేయులు, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, పాలడుగు దుర్గాప్రసాద్, కొనసాని నాగమణి, వల్లూరు సాంబశివరావు, జాస్తి సురేష్, ఎం సూర్యకుమారి, బోయిన సుబ్రహ్మణ్యం, బత్తుల దుర్గారావు, మన్నెం పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జనసేనలోకి నూతనోత్సాహం..

- 29వ డివిజన్ నుండి 100 మందికి పైగా వైసీపీ నాయకులు, కార్యకర్తల చేరికలు..
- జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రెడ్డి అప్పల నాయుడు..



**ఏలూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** నియోజకవర్గంలోని 29వ డివిజన్ తాపీ మేస్త్రీ కాలనీ, కుమ్మరి రేవు కాలనీకి చెందిన సుమారు 100 మందికి పైగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు రామిశెట్టి కళ్యాణ్, మంగరాజు ఆధ్వర్యంలో ఏలూరు జనసేన పార్టీలోకి చేరారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం జాయినింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, జనసేన నాయకులు నారా శేషు, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు రాఘవయ్య చౌదరి హాజరై వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి సుమారు 100 మందికి పైగా వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు రామిశెట్టి కళ్యాణ్, మంగరాజు ఆధ్వర్యంలో వైసీపీని వీడి ఆదివారం జనసేన పార్టీలోకి చేరినట్లు తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, పవన్ కళ్యాణ్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్న వారిని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. సామాన్య కార్యకర్త కూడా అత్యున్నత స్థానానికి ఎదిగే అవకాశం జనసేనలో ఉందన్నారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల నుండి జనసేన పార్టీలో చేరే కార్యకర్తలు కూడా మన పార్టీ సిద్ధాంతాలను అనుసరించి ప్రజలకు చేరువవుతారు. జనసేన పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. వైసీపీ పాలనలో ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం, అభివృద్ధి కుంటు పడటం, వైసీపీ నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలు వల్ల పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు పార్టీలో చేరిన నాయకులు తెలిపారు. ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు చేస్తున్న సేవా, నిష్ఠ వారిని ఆకర్షించిందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్లా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శులు సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ, పల్లి విజయ్, కార్యదర్శులు బొత్స మధు,ఎట్రించి ధర్మేంద్ర, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, వీర మహిళలు తాబేలు హిమబిందు, తుమ్మపాల ఉమాదుర్గ, యడ్లపల్లి మమతా, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, వేముల బాలు, బుద్ధా నాగేశ్వరరావు, ఇద్దుం చిరంజీవి, జగపతి మనోహరం స్వామి, అచ్యుత్, పెరుమాళ్ళ జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మన చంద్రన్న పుస్తకం, పాట విడుదల

- గుమ్మడి గోపాలకృష్ణను అభినందించిన నేతలు
- బుక్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరిన టీడీ జనార్ధన్



**మంగళగిరి, ఏప్రిల్ 20 (జనస్వరం) :** పుడతారు మానవులు ఎందరో చరిత్రను సృష్టించేది కొందరే అంటూ చంద్రన్నపై నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ రాసిన అద్భుతమైన పాటను అలాగే చంద్రబాబు రాజకీయ అరంగేట్రం నుంచి నేటి వరకు ప్రజలకోసం, బడుగు బలహీన వర్గాల సాధికారతకోసం, నాడు ఉమ్మడి రాష్ట్ర సంక్షేమం కోసం, నేడు నవ్యాంధ్ర నిర్మాణం కోసం చంద్రబాబు చేస్తున్న కృషిపై పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ ఫోటోలతో రూపొందించిన మన చంద్రన్న బుక్‌ను ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేసిన మంచిని మరచిపోతున్న ఈ రోజుల్లో ప్రజల శ్రేయస్సుకోసం, వారి ఉన్నతికోసం ప్రజా నాయకుడు చంద్రన్న చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీసుకొచ్చిన మన చంద్రన్న బుక్ అద్భుతమని.. ఎంతో వివరంగా ఫోటోలతో చంద్రబాబు 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఆయన ప్రజలకు చేసిన మేలు స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. దీన్ని అందరూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు, నాడు రాష్ట్రంలో విధ్వంసక పాలనపై గోపాలకృష్ణ రాసిన పాటలు అందరిని కట్టి పడేశాయని.. సమాజంలో మంచి కోసం ఇంకా మరిన్ని పాటలు గోపాలకృష్ణ రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మంత్రి అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు, మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, మాజీ ఎమ్మెల్సీలు వీవీవీ చౌదరి, ఏఎస్ రామకృష్ణ, చైర్మెన్ లు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, వీరంకి గురుమూర్తి, హజ్ కమిటీ చైర్మెన్ హాజీ హసన్ బాషా, గుమ్మడి గోపాలకృష్ణ, గొట్టిముక్కల రఘురామరాజు నేతలు ఏవీ రమణ, బుచ్చి రాంప్రసాద్, కోమటి జయరాం, వందనాదేవి, కోవెలమూడి రవీంద్ర, పాతర్ల రమేష్, రాజశేఖర్, ఎస్పీ సాహెబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## టెర్రస్ గార్డెనింగ్‌పై యువత ఆసక్తి చూపాలి

- మిద్దె తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలి
- ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించేందుకు ప్రత్యేకమైన సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ ప్రకృతి ప్రేమికులను ప్రోత్సహించడమే లక్ష్యంగా సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ బృందం వారు (సీటీజీ) భవానిపురం వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ వక్కలగడ్డ భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ సొంత కూరగాయలను ఎటువంటి రసాయనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులు కలుపకుండా సహజంగా పండించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చు అన్నారు. టెర్రస్ గార్డెన్‌లు పచ్చని వాతావరణంతో పాటు నాణ్యమైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలను అందిస్తున్నాయన్నారు. ఇటీవల టెర్రస్ గార్డెన్ మిద్దె తోటల వ్యవసాయంపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోందన్నారు. యువత మరింత శ్రద్ధ వహిస్తే అద్భుతాలు సాధించొచ్చు అని తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తూ 70 వేల మంది పకృతి ప్రేమికులను తయారు చేసిన సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ (సీటీజీ) వ్యవస్థాపకులు శ్రీనివాస్‌ను సుజనా అభినందించారు. మిద్దె తోటల పెంపకాన్ని మరింత ప్రోత్సహించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్స్ బృందానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, ప్రముఖ పర్యావరణవేత్త మెన్యూర్ మ్యాన్ సీ.టీ.జీ అడ్మిన్లు కేవీ నాగేశ్వరరావు, ఎన్ నాగేంద్రప్రసాద్, సురేష్ బాబు, ఎంవీకే పద్మజ, జీ రమాదేవి, సీటీజీ వ్యవస్థాపకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు గొప్ప రాజకీయ పరిజ్ఞాన వేత్త

చాబోలులో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**నంద్యాల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** జిల్లాలోని వాడవాడల్లా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కాంట్రాక్టర్ టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప మాట్లాడుతూ రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ ఆదేశాల మేరకు చాబోలు గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో రాష్ట్ర నవ నిర్మాత సృష్టికర్త, అమరావతి రూప శిల్పి నిరంతరం ప్రజా శ్రేయస్సు కొరకు పాటు పడే అలుపెరుగని పోరాట పటిమ గల సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలని, నవ్యాంధ్ర ముద్దుబిడ్డ చంద్రబాబుకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించి, రాష్ట్ర ప్రజలకు ఇంకా సేవ చేయడానికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.బలహుస్సేని, మూల్ల షబ్బీర్, లింగమయ్య, మనోహర్, పెద్దయ్య, విజయ్, చక్రి గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిన పెనుప్రమాదం..

వర్షానికి అదుపుతప్పిన కర్ణాటక బస్సు..



**శ్రీశైలం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** శ్రీశైలం – దోర్నాల ఘాట్ రోడ్డులో తప్పిన పెనుప్రమాదం కర్ణాటక రాష్ట్రానికి చెందిన కేఎస్ ఆర్టీసీ బస్సు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీశైలం నుండి బయలుదేరి బెంగళూరుకు వెళుతుండగా మార్గమధ్యలో శ్రీశైలం–దోర్నాల ఘాట్ రోడ్డులో విపరీతమైన వర్షం పడుతున్న నేపథ్యంలో తుమ్మలబయలు –చింతల వద్ద వర్షానికి అదుపు తప్పి పక్కన ఉన్న గుంతలోనికి దూసుకువెళ్లడంతో పెనుప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు శ్రీ భ్రమరాంభమల్లికార్జున స్వామిఅమ్మవార్ల కృపవలన, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ఎవరికి ఎటువంటి గాయాలు కాకుండా, ప్రాణాలతో బయట పడ్డామని ప్రయాణికులు పేర్కొన్నారు.

## జనసేన యువ నాయకుడు హుస్సేన్ ఖాన్ చొరవతో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**విజయనగరం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** స్థానిక పదవ డివిజన్ మధ్య వీధిలో, మజ్జి వీధిలో గత మూడు నెలలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్య వలన వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ సమస్యను గమనించిన స్థానిక ప్రజలు జనసేన పార్టీ యువ నాయకుడు హుస్సేన్ ఖాన్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల విజ్ఞప్తిని సమీక్షించిన హుస్సేన్ ఖాన్ తక్షణమే స్పందించి, స్థానిక మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజీ మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. కాలువపై కొత్త సిమెంట్ పలకలు వేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా మారుస్తూ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికులు హుస్సేన్ ఖాన్‌కు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై చురుకుగా స్పందిస్తూ, వెంటనే పరిష్కారం కోసం పనిచేసిన ఆయన నడకకు మెచ్చుకోలు వ్యక్తమైంది.

## అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు




**పులివెందుల, ఏప్రిల్ 20 (జనస్వరం) :** పట్టణ పరిధిలోని శిల్పారామంలో తప్పు కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పరిపాలనాధికారి విశ్వనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లికి చెందిన రాజేష్ బృందం ఆధ్వర్యంలో చిన్నారులు చక్కటి ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జైజై శుభకర వినాయక శాస్త్రీయ నృత్యం, భరత వేదమున శాస్త్రీయ నృత్యం, బృందావనికి చిందులు నేర్పే భక్తి నృత్యం, రాను బొంబాయికి రాను జానపద నృత్యం, రేలారే రేలా సినీ నృత్యం, అలిబిల్లి సోకులాడి చిట్టి జానపద నృత్యం, చామంతి పువ్వా సినీ నృత్యం, బ్లాక్ పాస్టర్ పొంగల్ సినీ నృత్యం వంటి ప్రదర్శనలు ప్రేక్షకులను రంజింపజేశాయి.

## కొయ్యూరులో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేసిన రమేష్ నాయుడు





**కొయ్యూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఏపీ టూరిజం డైరెక్టర్, రాష్ట్ర కార్యదర్శి కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీతారాముల వారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే స్థానిక ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దార్శనికుడు, రాజకీయ దురందరుడు, అభివృద్ధికి చిరునామా అయినటువంటి సీఎం చంద్రబాబు, నిండు నూరేళ్లు హాయిగా ఉంటూ, ఆయురారోగ్యలతో కలకాలం చల్లగా ఉండి ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని మనసుపూర్తిగా కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి కొర్రు రామ్మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు గెలిసింగి సత్యనారాయణ, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సన్యాసిరావు, యూనిట్ ఇంచార్జ్ తామర మూర్తి బాబు, అబ్బాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ వరహాలు బాబు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామరక్షా రథానికి ఘన స్వాగతం



**యలమంచిలి/అచ్యుతాపురం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** మండలంలోని పూడిమడక, దుప్పుతురు, కుమారపురం, కోనెంపాలెంలో, భోగాపురం, అచ్యుతాపురం, మోసయ్యపేట, చోడపల్లి గ్రామాలలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించిన శ్రీరామరక్షా రథయాత్ర శ్రీ రామరక్షా రథం కోసం మంగళ హారతులతో, కోలాటాలతో, భజనలు, కీర్తనలుతో ఘనంగా స్వాగతం పలికి గ్రామాల్లోకి తీసుకెళ్ళి దర్శించుకున్నారు. జై శ్రీ రామ్ అంటూ గ్రామాలు రామ నామంతో మారుమ్రోగాయి. రాధ యాత్ర ఊరేగింపు కి ముఖ్యఅతిథిగా యలమంచిలి పురపాలక సంఘం చైర్ పర్సన్ పిల్లా రామకుమారి హాజరయ్యారు. రథయాత్ర చివరివరకు లోటు పాట్లు రాకుండా పర్యవేక్షించారు. మాధవ్, శివాజీ రాజా బహుధూర్, రాజాన సన్యాసినాయుడు, కూండ్రపు నాయుడు, కొల్లి అప్పారావు, సర్పచులు కూండ్రపు వెంకునాయుడు, లాలం పైడికొండ, ద్వారపురెడ్డి బాబ్జి, మేరుగు రాజారావు, బాపునాయుడు, కర్రీ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు






**యలమంచిలి. ఏప్రిల్ 20 (జనస్వరం) :** స్థానిక టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏపీ సీఎం, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకి జన్మదిన సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు చేతుల మీదుగా కేక్ కటింగ్, గవర్నమెంట్ హాస్పటల్లో రోగులకు పళ్ళు రొట్టెలు, పాలు, కొక్కిరాపల్లి ప్రేమ్ సమాజంలో వృద్ధులకు పిల్లలకి రొట్టెలు పాలు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కులుకులూరి విజయబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, ఆడారి రమణబాబు, క్లస్టర్ ఇంచార్జీలు ఆడారి ఆదిమూర్తి, బోద్ధపు రమణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటారు సాంబ, మాజీ జడ్పిటిసి రాజాన నారాయణమ్మ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కరణం రవికుమార్, నమ్మి రమణ, పండూరి శ్రీనివాసరావు, గుర్రాల రాము, ఉండా దేవుళ్ళు, ఎద్దు శివ, దంట్ల స్వామి, సుబ్బయ్య నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరాంపురంలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





**పాయకరావుపేట, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఆదివారం శ్రీరాంపురంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గవర్నమెంటు ఆసుపత్రి సమీపంలో గల కమ్యూనిటీ భవనంలో పంచాయతీ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకులు, సీఎం చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని చంద్రబాబును కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చింతలపు గోవిందరాజులు, బల్ల శ్రీను, ఎమ్ కనకేశ్వరరావు, జి పండు, పి శివ తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల భవిష్యత్తుకి మార్గదర్శి సీఎం చంద్రబాబు

- ఎంపీ కేశినేని శివనాథ్
- రథం సెంటర్‌లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు
- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** అంబేద్కర్ చెప్పిన పే బ్యాక్ సొసైటీ నినాదాన్ని ఆచరణలో పెట్టి పీ4 విధానంతో పేదలకు చేయూత నిచ్చేందుకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు భావి తరాల భవిష్యత్తు మార్గదర్శని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం రథం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సీఎం చంద్ర బాబు పుట్టినరోజు వేడుకలకు ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిధిగా హాజరై బర్త్ డే కేక్ కట్ చేశారు. ప్రజలందరి తరపున సీఎం చంద్రబాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర రథసారథి, రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా అలుపెరగని కృషి చేస్తున్న నిత్య కృషివలుడు చంద్రబాబు అంటూ కొనియాడారు. అనంతరం బుద్ధా వెంకన్న మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ పార్ల మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి ఎంఎస్ బేగ్, దళిత నాయకులు కామా దేవరాజ్, టీడీపీ నాయకులు సాదరబోయిన ఏడుకొండలు, కార్పొరేటర్ ఉమ్మడి చంటిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తొలిసారిగా నదుల అనుసంధానం చేసిన విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- చీమలపాడు జెడ్పీహైస్కూల్‌లో జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే ? విగ్రహాల ఆవిష్కరణ
- ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్



**ఎ.కొండూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** దేశం మొత్తం ఇప్పుడు నదుల అనుసంధానం గురించి ఆలోచిస్తుంటే సీఎం చంద్రబాబు 2014లో గోదావరి కృష్ణ నదుల అనుసంధానం చేసిన విజనరీ లీడర్ అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరై వాటిని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, జన సేన పార్టీనియోజకవర్గ అధ్యక్షుడు మనుబోలు శ్రీనివాసరావులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పుట్టినరోజు నాడు సమాజానికి ఎంతో మేలు చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే విగ్రహాలను ఆవిష్కరించటం ఎంతో ఆనందంగా వుందన్నారు. దగా పడ్డ రాష్ట్రాన్ని ఆ పరిస్థితి నుంచి అభివృద్ధి దిశగా నడిపించటానికి సీఎం చంద్రబాబు విజన్ కారణమ న్నారు. స్వర్ణాంధ్ర 2047, వికసిత్ భారత్ ను సాధించేందుకు త్రిమూర్తులుగా పీఎం నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ కృషి చేస్తున్నారన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్, ప్రధాన కార్యదర్శి జంగా కిషోర్, ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, గంపాల గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రెగళ్ల వీరారెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ సలహాదారులు తల్లపరెడ్డి కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరరావు, వల్లభనేని గిరిలతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- చీమలపాడు సెంటర్ సీఎం బర్త్ డే వేడుకలు
- బర్త్ డే కేక్ కట్ చేసిన ఎంపీ కేశినేని



**ఎ.కొండూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా శ్రమిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. చీమలపాడు సెంటర్‌లోని సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలందరీ తరుపున సీఎం చంద్రబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులందరికీ ఎంపీ కేశినేని శివనాథ్ స్వయంగా కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు బెజవాడ శంకర్, ప్రధాన కార్యదర్శి జంగా కిషోర్, ఎ.కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, గంపాల గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రెగళ్ల వీరారెడ్డి, మాజీ ఎంఎంపీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, టీడీపీ నాయకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరరావులతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ టోర్నీ విజేతగా రాజధాని మీడియా

- రన్నర్‌గా అమరావతి మీడియా
- విజేతలకు బహుమతులు అంద చేసిన ఎంపి, ఎసిఎ అధ్యక్షులు కేశినేని శివనాథ్ చిన్ని





**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** మూడు రోజుల పాటు జరిగిన అమరావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ముగిసి ంది. మొత్తం పది జట్లు ఈ టోర్నమెంట్‌లో పోటీ పడ్డాయి. నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు క్రికెట్ క్రీడలో కూడా సత్తా చాటారు. చివరి రోజు ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో అమరావతి మీడియా, రాజధాని మీడియా జట్లు తల పడ్డాయి. టాస్ గెలిచి రాజధాని మీడియా బౌలింగ్ తీసుకోగా, అమరావతి జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత20 ఓవర్లలో 127 పరుగులు చేయగా, అనంతరం బ్యాటింగ్ చేసిన రాజధాని మీడియా జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 15.4 ఓవర్లలో లక్ష్యాన్ని సాధించి... టోర్నీ విజే తగా నిలిచింది. బహుమతి ప్రదానోత్సవ సభకు ఎంపి, ఎసిఎ అధ్యక్షులు కేశినేని శివనాథ్ చిన్ని అతిధిగా హాజరయ్యారు. విన్నర్, రన్నర్, కప్‌లతో పాటు బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద మెమొంటోలను అందజేశారు. ఈ సం దర్భంగా కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ "జర్నలిస్టులు క్రికెట్ పోటీలలో ఉత్సాహంతో పాల్గొన్నందుకు ఏసీఏ తరపున మా ధన్యవాదాలు. క్రీడాంధ్రప్రదేశ్‌గా ఎపి ని మార్చాలని చంద్ర బాబు ఎంతో తపన పడుతున్నారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేసేలా ఈ పోటీలు జరిగాయి. ఐపియల్ తరహాలో అమరావతి ప్రీమి యర్ లీగ్ జరగడం ఆనందంగా ఉంది. క్రీడల అభివృద్ధికి మేము ఎప్పుడూ అండగా ఉంటాం. చంద్రబాబు పుట్టిన రోజు సందర్భ ంగా జర్నలిస్టుల ఫైనల్ మ్యాచ్ జరగడం విశేషం. చంద్రబాబు విజన్ ఉన్న నేత.. నదుల అనుసంధానం, జాతీయ రహదారుల నిర్మాణానికి వాజ్‌పాయ్ హయాంలో అంకురార్పణ చేసిన విజనరీ లీడర్ చంద్రబాబు. గోదావరి, బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తు న్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పి4 ద్వారా పేదరి కం లేని సమాజ సృష్టించాలని చంద్రబాబు కృషి చేస్తున్నారు. విశాఖ స్టేడియం చూసి అందరూ ఆశ్చర్యపోయారు. జైషా కూడా ఏపీకి ప్రాధాన్యత ఇస్తామని నారా లోకేష్ కి చెప్పారు. భవిష్యత్తు లో ఏపీకి మరిన్ని మ్యాచ్‌లు వస్తాయి" అని అన్నారు.

**ఏసీఏ గ్రౌండ్‌లో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు :** సీఎం చంద్రబాబు పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించిన అమ రావతి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పోటీలు ఘనంగా ముగిశాయి, చం ద్రబాబు పుట్టినరోజు నాడు జర్నలిస్టుల ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగిసింది. బహుమతి ప్రధానోత్సవ సభలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఎంపీ, ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్ చిన్ని కేక్ కట్ చేసి జర్నలిస్టులకు తినిపించారు. చంద్ర బాబు పుట్టిన రోజు నాడు ఇలా క్రీడలతో జర్నలిస్టులు ఆహ్లాద కరమైన వాతావరణంలో గడపటం ఆనందంగా ఉందని కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు.

# వైభవంగా గాలాయగూడెంలో శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి నిప్పులుగుండం కార్యక్రమం

- భారీ అగ్ని గుండానికి భక్తులతో పోటెత్తిన శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి ఆలయం
- నిప్పుల గుండం తొక్కిన వేలాదిమంది భక్తులు





**దెందులూరు, ఏప్రిల్ 20 (జన స్వరం) :** సంతాన లక్ష్మిగా కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా చల్లని తల్లిగా పేదలను కాపాడే లక్ష్మిగా పేరుపొందిన గాలాయగూడెం పూజారి వారి ఆడపడుచు, గ్రామ దేవత శ్రీ నాగస్విని పేరంటాలమ్మ తల్లి నిప్పుల గుండం అగ్నిగుండం కార్యక్రమంలో వందలాది మంది భక్తులు నిప్పులు గుండం తొక్కారు. పూజారి శ్రీనివాసరావు కనకదుర్గ, పూజారి అన్నవరం దుర్గమ్మ దంపతులు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిప్పులు గుండానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఆలయంలో గ్రామస్థులు ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు భజనలు కోలాటం నిర్వహించారు. నాగ అశ్విని పేరంటాల తల్లి అమ్మ వారిని పలువురు ప్రముఖులు దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా అమ్మవారి 4వ వార్షికోత్సవాలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ ఆవరణలో భారీ అన్నదా నం ఏర్పాట్లు చేశారు. వందలాది మంది భక్తులు నిప్పులు గుండం తొక్కి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బావి తరాలకు భవిష్యత్తు చంద్రబాబు..

- ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు
- కూటమి నాయకులు, శ్రేణులు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 21 (జనస్వరం) :** భావితరాలకు భవిష్యత్తు, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాలయంలో పూజ లు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు, పళ్ళు పంపిణీ చేసి అనంతరం అంబేద్కర్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పలువురు నాయకులు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ స్వాప్నికుడు, భావి తరాల ఆశాజ్యోతి, విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు ఇటువంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అమరాది వెంకట్రావు, మాజీ సర్పంచ్ యళ్ళ విశ్వేశ్వర రావు, సర్పంచ్ మంతెన శ్రీను, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ వెలుగుల నాని, గోపిశెట్టి శ్రీను, పోలిశెట్టి శ్రీను, దాట్ల అప్పన బాబు, కురందాస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

- ఎంపీ కేశినేని శివనాథ్
- వాగు సెంటర్‌లో సీఎం జన్మదిన వేడుకలు



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** రాష్ట్రంలో ప్రజాసంక్షేమానికి రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు కొత్త అర్ధం చెప్పారని, ఆయన నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వాగు సెంటర్‌లో తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, టీడీపీ పశ్చిమ నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టాబత్తుని శ్రీనివాస్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వి.రమణరావు, టీడీపీ నాయకులు బోగవల్లి నాగబాబు, దాడి మురళీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి సీఎం చంద్రబాబే ఒక బ్రాండ్

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)
- లేబర్ కాలనీ గ్రౌండ్‌లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు పేరే రాష్ట్రానికి ఒక బ్రాండ్ అని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. సీఎం చంద్రబాబు జన్మదినం సందర్భంగా ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొ రేషన్ చైర్మన్ డూండీ రాకేష్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యాధరపురంలో లేబర్ కాలనీ గ్రౌండ్‌లో అన్న దాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికారప్రతినిధి నాగుల్ మీరా, విజ యవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ గద్దం రవి, డివిజన్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీను, టీడీపీ నాయకులు మైలవరపు కృష్ణ, జిల్లా వాణిజ్య విభాగ నాయకురాలు లక్ష్మీ ప్రసన్న, మార్కెటింగ్ యార్డ్ డైరెక్టర్ సి.ఎల్.అరుణ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశాల్లో కిత్తమూరిపేట పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ - 2025 (గురు కులం) ప్రవేశాల్లో ప్రత్తిపాడు మండలం కిత్తమూ రిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 6వ తరగతి ప్రవేశ ఫలి తాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల చెందిన నలుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. భూముల రాజేశ్వరి 38వ ర్యాంకు, మాడెం దుర్గ భవాని 208వ ర్యాంకు, లోత అభిరామ్ 233వ ర్యాంకు, మాడెం విజయ దుర్గ సంధ్యారాణి (నవోదయ అండ్ ఏకలవ్య) విజయం సాధిం చారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రాజవొమ్మంగి, అడ్డతీగల స్కూళ్లలో ప్రవేశాలు నందు సీట్లు సాధించినట్లు కిత్తమూరిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వల్లభాటి వెంకటరాజు తెలి పారు. గురుకులంలో సీట్లు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి వి.రాజబాబు, మండల యూటీఎఫ్ నాయకులు కోడి శ్రీనివాసరావు, దొడ్డిపట్ల రాజబాబు, ఉపాధ్యాయులందరూ అభినందించారు.

# విమాన వైభోగం



- యుద్ధప్రాతిపదికన సాగుతున్న భోగాపురం విమానాశ్రయ పనులు
- నిరంతరాయంగా శ్రమిస్తున్న 5,050 మంది సిబ్బంది, ఇంజనీర్లు
- 3.8 కిలోమీటర్ల పొడవున రన్‌వే
- నింగి నుంచి వీక్షిస్తే 'మీనాకృతి'
- పక్క నుంచి చూస్తే విమాన రూపం
- ప్రపంచస్థాయి సౌకర్యాలతో నిర్మాణం
- సర్కారు మార్పుతో పనుల్లో పురోగతి
- ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న చంద్రబాబు
- పర్యవేక్షిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్
- ఇప్పటి వరకు 71 శాతం పనులు పూర్తి
- ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'జీఎంఆర్'
- నిర్ణీత సమయం కంటే ముందే పూర్తి!

**విజయనగరం, ఏప్రిల్ 20 (జనస్వరం) :** విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మించతలపెట్టిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. నిర్ణీత లక్ష్యానికంటే ముందుగానే పనులు పూర్తిచేసే దిశగా పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పనులను పరుగులు పెట్టిస్తున్నారు. పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఈ విమానాశ్రయ నిర్మాణంలో మొత్తం 5,050 మంది కార్మికులు, సిబ్బంది, ఇంజనీర్లు నిమగ్నమయ్యారు. వచ్చే ఏడాది జూన్‌నాటికి విమానాశ్రయాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలనేది లక్ష్యం.

**ఆరేళ్ల కిందట శంకుస్థాపన :**

2019, ఫిబ్రవరి 14న అప్పటి సీఎం చంద్రబాబు భోగాపురం విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రాథమిక పనులు చేపడుతుండగా.. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగి వైసీపీ పగ్గాలు చేపట్టింది. దీంతో ఎయిర్‌పోర్టు పనులు నత్తనడకన సాగాయి. 2023, మే 3న ఎయిర్‌పోర్టు నిర్మాణానికి జగన్ మరోసారి శంకుస్థాపన చేసినా పనుల్లో ఆశించిన పురోగతి లేదు. కేవలం 15 నుంచి 18శాతం మాత్రమే పనులు చేయగలిగింది. 2024, జూన్‌లో ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చింది. వచ్చాక ఏపీలో తొలి ప్రాధాన్య ప్రాజెక్టుగా భోగాపురం విమానాశ్రాయం పనులను పరుగులు పెట్టించాలని నిర్ణయించారు. విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు నిరంతరం పర్యవేక్షిస్తూ.. ప్రతి 15రోజులకు ఒకసారి సందర్శించి పురోగతిని తెలుసుకుంటున్నారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్టుకు సంబంధించి 2,200 ఎకరాల్లో పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని 500 ఎకరాలను పర్యాటక, ఇతరత్రా అవసరాల కోసం వినియోగించాలని భావిస్తోంది. విమానాశ్రయ నిర్మాణ పనులు చేపట్టిన జీఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లికార్జునరావు స్వస్థలం విజయనగరం కావడంతో మరింత అంకితభావంతో పనులు చేపడుతున్నారు.

**అందరికీ అందుబాటులో.. :**

భోగాపురం విమానాశ్రయాన్ని ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాలకు అనుసంధానించేలా పనులు చేపడుతున్నారు. అనకాపల్లి, విజయనగరం జిల్లాల మీదుగా వెళ్లే అరకు ప్రధాన రహదారి, విజయనగరం మీదుగా పార్వతీపురం మన్యం జిల్లాకు వెళ్లే అన్ని ప్రధాన రహదారులను కలుపుతున్నారు. ఒడిశా రాష్ట్రం హద్దుబంగి నుంచి పాలకొండ మీదుగా విజయనగరం కొత్తపేట రింగురోడ్డు వరకూ రోడ్డు విస్తరణ, వీటితో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వెళ్లే జాతీయ రహదారులను సైతం అనుసంధానం చేస్తున్నారు. విశాఖ పోర్టు నుంచి మూలపేట పోర్టు వరకు కనెక్టివిటీ రహదారి నిర్మించనున్నారు.

**బీజం పడిందిలా :**

విభజన హామీల్లో ఒకటైన అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం కోసం పలు జిల్లాలు పరిశీలనకు వచ్చాయి. విశాఖలో ప్రస్తుతం ఉన్న విమానాశ్రయం అవసరాలకు తగ్గట్టు చాలడం లేదు. దీంతో విజయనగరంలోని భోగాపురంలో నిర్మిస్తే ఉత్తరాంధ్రలోని 3 ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంటుందని భావించారు. 2014-19 మధ్య కాలంలో పౌరవిమానయాన మంత్రిగా విజయనగరం ఎంపీ అశోక్‌గజపతి రాజు ఉండడంతో.. సొంత జిల్లాలో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీంతో భోగాపురం మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు నిర్ణయించారు. ఎయిర్ పోర్టు నిర్మాణంలో భాగంగా రెల్లిపేట, బొల్లింకలపాలెం, ముడసర్లపేట, మారాడపాలెం నాలుగు గ్రామాలను పూర్తిగా తొలగించారు. ఆయా గ్రామాల్లో నివసిస్తున్న ఒక్కొక్క కుటుంబానికి 5 సెంట్ల స్థలం, రూ.9.20 లక్షలు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద అందించారు. ఈ విమానశ్రయం పూర్తయితే ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఉత్తరాంధ్ర ప్రజలకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కీలకమైన బీచ్ కారిడార్ నిర్మాణం పూర్తయితే.. ముంబై, గోవా, చెన్నై తరహాలో పర్యాటక అభివృద్ధి జరగనుంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో రియల్ ఎస్టేట్ రంగం భారీగా పుంజుకునే అవకాశం ఉంది.

**పనుల పరుగు ఇలా.. :**

- విమానాశ్రయంలో అనుసంధాన రన్‌వేను నిర్మిస్తున్నారు.
- జాతీయ రహదారి నుంచి ఎయిర్‌పోర్టుకు సువిశాలమైన రోడ్లు ఏర్పాటు చేస్తున్నారు.
- అప్రోచ్ రోడ్ల నిర్మాణం వడివడిగా సాగుతోంది.
- ఎయిర్‌పోర్టు అధికారులు, సిబ్బంది నివాస గృహాలను పూర్తి చేస్తున్నారు.
- రామచంద్రపేట సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు.
- తాగునీటి కోసం చంపావతి నది నుంచి ప్రత్యేక లైన్‌ను నిర్మిస్తున్నారు.

**ప్రపంచస్థాయి ప్రత్యేకతలు! :**

- దేశంలో ఎక్కడా లేని విధంగా 3.8 కిలోమీటర్ల మేర రన్‌వే.
- విమానాల టేకాఫ్, ల్యాండింగ్ అత్యంత సౌకర్యవంతం.
- విమాన ప్రయాణికులకు సముద్ర అందాలు, బీచ్‌కారిడార్ సొబగుల కనువిందు. పైనుంచి చూస్తే మీనాకృతి (చేప ఆకారం)లో అచ్చరువొందించనుంది. పక్కల నుంచి చూస్తే ఎగిరే విమానాకారంలో కనువిందు చేయనుంది.
- ఉత్తరాంధ్ర సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఇంటీరియర్ డిజైన్. ఎయిర్ పోర్టు సమీపంలో ప్రఖ్యాత తాజ్ గ్రూప్ హోటల్ ఏర్పాటు కానుంది.
- విశాఖ నుంచి భోగాపురం వరకు మెట్రో రైలు రానుంది. ఏడాదికి 35లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు.
- 1,360 దేశీయ విమానాలు, 560 అంతర్జాతీయ విమానాల కార్యకలాపాలు.
- టెర్మినల్‌లో 300 ఇన్‌కమింగ్, 700 అవుట్ గోయింగ్ లక్ష్యం.

## ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూల్లో యూకేజీ విద్యార్థులకు స్నాతకోత్సవం



**పాలకొల్లు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** ఉల్లంపర్రు మాంటిస్సోరిస్ స్కూల్లో యూకేజీ విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు మాక్ కాన్వకేషన్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అడ్వకేట్ గంధం వెంకట సుబ్బారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మాంటిస్సోరిస్ స్కూల్ 35 సవంత్సరాలుగా దినదినాభివృద్ది చెందుతూ విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, విద్యార్థులను మంచి క్రమశిక్షణలో పెడుతూ వారిని ఒక మంచి బాటలో తీసుకుని వెళ్తామన్నారు. ఈ స్కూల్ లోగోలో "వి ఇన్వోక్ అండ్ ఇన్ స్పైర్" అని ఉంటుంది. ఈ విద్యార్దులు ఎవరు అయెతే ఉన్నారో వారు తల్లిదండ్రులతో కంటే ఎక్కువ సమయం ఉపాధ్యాయులతో గడుపుతూ ఉంటారు, ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణ బట్టే వారి ఆలోచనలు రేకెత్తించి ఒక మంచి ఉనతమైన విలువల కలిగిన విద్యా భోదన చేస్తూ వారిని అత్యున్నత స్థాయికి చేరుకునే దిశగా ప్రయత్నిస్తున్నారని అంతే కాకుండా తల్లి దండ్రులు మీ అభిప్రాయాలను పిల్లలపై రుద్దకుండా వారికి దేనిపైన ఆసక్తి ఉందో గమనించి వారిని ఆ దిశగా అడుగులు వేసేలా చేయాలన్నారు. మరో ముఖ్య అతిధి ప్రముఖ డా.లక్ష్మి పతి రాజు, డా.రాఘవి, మాట్లాడుతూ మాంటిస్సొరిస్ అంటే క్రమశిక్షణకు మారుపేరు అని, ఇక్కడ విద్యార్థులకు నేరిపించే ప్రతి విషయాన్ని ఇంటికి వచ్చిన తరువాత తూచా తప్పకుండా పాటిస్తారన్నారు. ఈ సందర్భంగా స్కూల్ అడ్మినిస్ట్రేటర్ అండ్ డైరెక్టర్ శ్రీమద్దాల వాసు మాట్లాడుతూ స్కూల్ స్థాయిలో జరిగే ఈ మాక్ కాన్వకేషన్ విద్యార్థులు వారికి భవిష్యత్తులో యూనివర్సిటీ స్థాయిలో జరిగే మాక్ కాన్వకేషన్ పాల్గొనడానికి ఆదర్శంగా ఉంటుందన్నారు. స్కూల్ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ మద్దాల రాంప్రసాద్, స్కూల్ ప్రిన్సిపల్ ఎస్.వసంత లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భవానీపురం శివాలయం సెంటర్‌లో సీఎం జన్మదిన వేడుకలు

**41వ, 42వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ కార్యాలయం ప్రారంభం**



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** పేదల జీవితాల మార్పు తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4 విధానానికి శ్రీకారం చుట్టారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. భవానిపురంలో హెచ్‌బి కాలనీ శివాలయం సెంటర్‌లో నిర్వహించిన సియం చంద్రబాబు జన్మదిన వేడుకలకు ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి ప్రజల తరుపున సియం చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 41వ, 42వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర కార్యవర్గ నిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, పశ్చిమ నియోజకవర్గ పరిశీలకులు చిట్టాబత్తుని శ్రీనివాసరావు, 41వ, 42వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ యేదుపాటి రామయ్య, టీడీపీ నాయకులు గుర్రంకొండ, 41వ డివిజన్ అధ్యక్షుడు పత్తి నాగేశ్వరారావు, 42వ డివిజన్ అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్‌లతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





**మారేడుబాక, ఏప్రిల్ 20 (జనస్వరం) :** స్థానిక గ్రామంలో కివ్వాక ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకుల సమక్షంలో ఎంపీటీసీ ముప్పాల శ్రీదేవి ఇంటి దగ్గర కేక్ కట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు ముప్పాల సాంబ శివరావు(శివయ్య) మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పుట్టినరోజు నాడు 16400 డీఎస్సీ పోస్టులను విడుదల చేసినందుకు చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ముప్పాల శివయ్య, సర్పంచ్ మడకం తిరుపతమ్మ, ఉప సర్పంచ్ మెడబలిమి ప్రభావతి, పార్టీ సీనియర్ నాయకులు దాడి సత్యనారాయణ, నలజాల సత్యనారాయణ, రాయి రాఘవులు, కంటేపల్లి రాజు, అపక రమాదేవి, కుమ్మరపల్లి బాబు, పేరసాని లక్ష్మణ రావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు వనమా భాగ్యలక్ష్మి, కుక్కునూరు టౌన్ ప్రెసిడెంట్ మురళీమోహన్, కౌలురి శ్రీనివాసరావు, గరికముక్కుల రాజేష్, భుక్య మంగ్య, కంటేపల్లి పండు రాజు, తుమ్ము మనోజ్, కొట్టే సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర పురోగాభివృద్ధి సాధ్యం

- ఎంపీ కేశినేని శివనాథ్
- పటమట హైస్కూల్ రోడ్డులో సీఎం జన్మదిన వేడుకలు
- 75 కేజీల భారీ కేక్ కట్ చేసిన ఎంపీ



**విజయవాడ, ఏప్రిల్ 20 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర పురోగాభివృద్ధి సాధ్యమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. తూర్పు నియోజకవర్గం పటమట హై స్కూల్ రోడ్డులో సీఎం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా తూర్పు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ అమ్మిశెట్టి వాసు, టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతితో కలిసి 75 కేజీల భారీ కేక్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ కట్ చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకి చీరలు పంపిణీ చేసి, హై స్కూల్ రోడ్డులో తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కొర్లయ్యపేట "క్రైస్ట్ చర్చ్"లో భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



**పాయకరావుపేట, ఏప్రిల్ 20 (జనస్వరం) :** మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ, కొర్లయ్యపేటలో గల "క్రైస్ట్ చర్చ్"లో ఆదివారం ఈస్టర్ పండుగ వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సంఘ కాపరి పాస్టర్ జె జాన్ బాబు దేవుని వాక్య సందేశాన్ని అందించారు. ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను విశ్వాసులకు వివరించారు. సంఘ యూత్ సభ్యులు యేసుక్రీస్తును కీర్తిస్తూ ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ వేడుకల్లో సంఘ పెద్దలు, విశ్వాసులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సంఘ యూత్ సభ్యులు పాయకరావుపేట, తుని పట్టణాల్లో వివిధ ప్రాంతాల్లోని అనాథలు, నిరు పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు





**కుక్కునూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** స్థానిక మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు నివాసంలో సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి మహానేత చంద్రబాబు అని, పేదవాడికి అండగా నిలిచిన నాయకుడు చంద్రన్న అని అనడంలో సందేహం లేదని మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు అన్నారు. ఏజెన్సీ మండలాలైన కుక్కునూరు, వేలేరుపాడులో ప్రతి నిర్వాసితులకి అన్యాయం జరగకుండా చూస్తానని హామీ ఇచ్చిన నాయకుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తున్న మహానేత చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, బీజేపీ కోశాధికారీ లక్ష్మణ చార్యులు, కుక్కునూరు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, వార్డ్ మెంబర్ రమణ రాజు, బుయ్యన అపర్ణ, టీడీపీ నాయకులు మాచర్ల రమణయ్య, పులి శీను, ఉదయ్, గరడం రమణ, సుర్ల సూర్యం, కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతారామపురంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు**



**నెల్లూరు, ఏప్రిల్ 20 (జనస్వరం) :** మండల కేంద్రమైన సీతారామపురం బస్టాండ్ సెంటర్లో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలను టీడీపీ మండల గౌరవ అధ్యక్షులు ముత్తం శెట్టి చెన్నకేశవులు, పిన్ని బోయిన రమణయ్య, గాజులపల్లి చంద్రారెడ్డి, నేలటూరి జాషువా, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. రాష్ట్రం బాగుండాలన్నా, భవిష్యత్ తరాలు బాగుండాలన్నా చంద్రబాబు సీఎంగా ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నాయకులు తెలిపారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు సీతారాంపురం మండలం టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్ సెంటర్లో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనం గా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ భారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలి పారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యునతి కొరకు ప్రతి క్షణం ఆలోచించే వ్యక్తి, సీఎం అవ్వడం రాష్ట్ర ప్రజల అదృష్టమని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన సాగిస్తున్నారని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని తెలిపారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయు రారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.